Bhavani Publication Trust
https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు

The people's Verdict

తెలుగు జాతీయ దినపత్రిక

కావలెను

ప్రజాతీర్పు
The people's Verdict
తెలుగు జాతీయ దినపత్రిక
The Largest Circulated Telugu Fortnightly

సామాజిక, రాజకీయాలపై అవగాహన ఉన్న ఉత్సహవంతులైన యువకులు జర్నలిస్టులుగా ఎదిగే గొప్ప సదావకాశం..

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల గుర్తింపు పొందిన ప్రజాతీర్పు దినపత్రికలో తెలంగాణలోని అన్ని జిల్లాల్లో పని చేయడానికి స్టాఫ్ రిపోర్టర్లు, కంట్రీబ్యూటర్లు, అడ్వర్టయిజ్‌మెంట్ మేనేజర్లు, సర్క్యులేషన్ ఇన్‌చార్జిలు కావలెను

వెంటనే కావలెను
• బ్యూరో ఇన్‌చార్జిలు • స్టాఫ్ రిపోర్టర్లు
ఆర్‌సి ఇన్‌చార్జిలు •మండల రిపోర్టర్లు

అనుభవం ఉన్న వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును
ఆసక్తి ఉన్న వారు మీ పూర్తి బయోడేటా ఈ వాట్సాప్ నంబర్‌కు పంపగలరు
8309979541, 9885353018, 9494659622

సంపుటి : 26 | సంచిక : 239 | హైదరాబాద్ | సోమవారం 13 జూలై 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR



## మళ్లీ భగ్గుమన్న పశ్చిమాసియా

నౌకలో 11 మంది భారతీయ నావికులు

10 మంది క్షేమం.. ఒకరి గల్లంతు

ఇరాన్‌పై మరోసారి విరుచుకుపడిన అమెరికా

140 ఇరాన్ సైనిక లక్ష్యాలు ధ్వంసం

అమెరికాపై ఇరాన్ ప్రతీకారం

బహ్రెయిన్, ఖతార్, ఒమన్‌లపై ఇరాన్ దాడులు

దుబాయ్: పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్తతలు పెరుగుతున్నాయి. దాడులు, ప్రతిదాడులు కొనసాగుతున్నాయి. ఆదివారం తెల్లవారుజామున ఒమన్ తీరంలో హోర్మూజ్ జలసంధిలో ప్రయాణిస్తున్న వాణిజ్య నౌక 'జీఎఫ్ఎస్ గెలాక్సీ'పై ఇరాన్ సైన్యం దాడికి దిగింది. ఆ సమయంలో

- మిగతా 2వ పేజీలో



## 19న అఖిలపక్ష భేటీ

పార్లమెంట్ సమావేశాలకు ముందు అజెండాపై చర్చ

కీలక బిల్లులు ఆమోదింపచేసుకునే ప్రయత్నంలో కేంద్రం

నీట్, నిరుద్యోగం, చమురు ధరలు, ద్రవ్యోల్బణంపై నిలదీతకు ప్రతిపక్షాలు రెడీ

న్యూఢిల్లీ, జూలై 12 : పార్లమెంట్ వర్షాకాల సమావేశాల ప్రారంభానికి ఒకరోజు ముందు జూలై 19న కేంద్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆదివారం పార్లమెంట్ వ్యవహారా శాల శాఖ ప్రకటించింది. ఈ సమావేశంలో ప్రభుత్వం శాసనసరమైన అజెండాను వివరించనుండగా, ప్రతిపక్ష పార్టీలు కేంద్ర ప్రభుత్వ విధానాలను ఎండగట్టే సమాలోచనల్లో ఉన్నారు. సమావేశం ఉదయం 11 గంటలకు ప్రారంభమవుతుంది. సమావేశాల్లో ప్రవేశపెట్టబోయే బిల్లులకు

- మిగతా 2వ పేజీలో



## నేడు స్వదేశానికి భారతీయుల మృతదేహాలు

వియత్నాం బోటు ప్రమాదం..

15 మృతదేహాల రాకకు ఏర్పాట్లు 2లో

ప్రమాదం నుంచి బయట పడిన 16 మంది భారత్‌కు

# అప్పుడలా.. ఇప్పుడిలా..

డీలిమిటేషన్ అడ్డుకుంటామని చెప్పిన సీఎం.. పెరిగే సీట్ల లెక్కలతో సహా ఇప్పుడు వ్యాఖ్యలు

బీజేపీ ఒత్తిడికి తలొగ్గారా?.. చర్చకు దారితీసిన సీఎం రేవంత్ కామెంట్స్



శకునం పలికే బల్లి కుడితిలో పడిందన్న చందంగా మారిందా సీఎం రేవంత్‌రెడ్డి పరిస్థితి అంటే డీలిమిటేషన్ విషయంలో అవుననే అంటున్నారు రాజకీయ పరిశీలకులు. ఆయన ఖమ్మం జిల్లాలో జరిగిన సభలో డీలిమిటేషన్ తర్వాత జమిలి ఎన్నికలు జరుగుతాయని బహిరంగంగానే ప్రకటించారు. అయితే, ఇదే సీఎం రేవంత్‌రెడ్డి కేంద్రం చేపట్టిన డీలిమిటేషన్ పద్ధతితో దక్షిణాది రాష్ట్రాలకు తీరని అన్యాయం జరుగుతుందని గళమెత్తారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి ప్రతిపాదించని విధంగా హైబ్రిడ్ మోడల్‌లో సీట్లు పెంచాలని ప్రతిపాదించారు.

(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)

ఈ ప్రతిపాదనకు కాంగ్రెస్ అధిష్ఠానం నుంచి కూడా రేవంత్‌రెడ్డికి మంచి మార్కులే పడ్డాయి. విపక్షాల నుంచి వ్యతిరేకత వ్యక్తం కావడంతో డీలిమిటేషన్, ఉమెన్ రిజర్వేషన్ బిల్లును కేంద్రంవెనక్కి తీసుకోవాల్సి వచ్చింది.

### ఆలోచన మారిందా?

త్వరలో ప్రారంభమయ్యే పార్లమెంట్ సెషన్ లో కేంద్రం మళ్లీ డీలిమిటేషన్ బిల్లు తీసుకు రాబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. సీట్ల పెంపు అంశాన్ని ఈసారి కేంద్రం ఎలా ముం దుకు సాగుతుందన్న చర్చ జరుగుతున్న క్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు రాజకీయాలను హీటెక్కించాయి. తెలంగాణలో అసెంబ్లీ సీట్లు 182కు, పార్లమెంట్ స్థానాలు 26కు పెరగబోతున్నా యని జోస్యం చెప్పిన చర్చకు దారితీశారు. అంటే కేంద్రం చెప్పిన విధానంలోనే సీట్లు పెరుగుతాయని చెప్పకనే చెప్పినట్లు అయింది. డీలిమిటేషన్ విషయం లో రేవంత్‌రెడ్డి ఆలోచన మారిందా? అప్పుడు అలా మాట్లాడిన సీఎం..ఇప్పుడు ఎందుకిలా యూటర్న్ తీసుకున్నారో అర్థం కాని విషయం గా మారింది. జూలై 20 నుంచి పార్లమెంట్ సెషన్ ప్రారంభం కానుంది. మరోసారి డీలిమి టేషన్, మహిళా రిజర్వేషన్ బిల్లు చర్చకు పెట్టి ఎలాగైనా ఈసారి పాస్ చేసేయాలనే పట్టుదలతో ఎన్డీయే ప్రభుత్వం ఉన్నట్లు చెబుతున్నారు. అయితే, బిల్లు పాత విధానం లో ఉంటే కచ్చితంగా అడ్డుకుంటామని కాంగ్రెస్ తెగేసి చెబుతోంది. కానీ సీఎం రేవంత్ మాత్రం డీలిమిటేషన్ బిల్లు పాస్ కానుందనే ఇండికేషన్ ఇచ్చారు. తెలంగాణలో అసెంబ్లీ స్థానాలు 119 నుంచి 182కు.. పార్లమెంట్ సీట్లు 17 నుంచి 26కు పెరుగుతాయని చెప్పుకొచ్చారు. పార్లమెంట్ డీలిమిటేషన్ బిల్లు పాస్ అవడం పక్కా అన్నట్లుగా కాంగ్రెస్ సీఎంగా ఉన్న రేవంత్ రెడ్డి బహిరంగ ప్రకటన చేయడంపై రకరకాల చర్చ జరుగుతోంది. బిల్లుతో నష్టం జరుగ ుతుందని ఒకప్పుడు గట్టిగా వాదించి.. ఎట్టి పరిస్థితిల్లో ఆమోదం తెలపకుండా చూస్తానని చెప్పిన రేవంత్ రెడ్డి.. ఇప్పుడు ఎందుకిలా మాట్లాడుతున్నారనేది రాజకీయ వర్గాల్లో ఇం( టెస్టింగ్ టాపిక్ అవుతోంది. డీలిమిటేషన్ విష యంలో రేవంత్ యూటర్న్ తీసుకున్నారా.? ఆయ నపై బీజేపీ ఒత్తిళ్లు ఉన్నాయా.? లేక ఏం చేసినా బిల్లును



## కొత్త ఓటర్ల నమోదు ఇక కఠినం!


గత సర్ జాబితాలో తమ/బంధువుల పేర్లు ఉండాల్సిందే 2లో

ఓటరు/ బంధువు పేరు, నియోజకవర్గం, పార్ట్, సీరియల్ నంబర్లు ఇవ్వాలి

ఈ మేరకు ఫారం-6తో పాటు స్వీయ ధ్రువీకరణ తప్పనిసరి

సర్ 2026 ముసాయిదాలో కొత్త ఓటర్ల నమోదుకు కఠిన నిబంధనలు

సర్ 2026 ముగిశాక సైతం కొనసాగించే అవకాశం



# నీళ్లు అడిగితే రక్తం కావాలా?

రూ. ఏడు వేల కోట్లతో పోలవరాన్ని ముంచిన అధికారులతో మేడిగడ్డపై రిపోర్టులా?

పట్టిసీమకు నీళ్లు వదిలేసి గురువు చంద్రబాబుకు రేవంత్‌రెడ్డి గురుదక్షిణ

నన్ను జైల్లో వేసినా సరే.. నా ప్రాణం పోయినా సరే.. మోటార్లు ఆన్ చేసి రైతులను కాపాడండి

బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు

హైదరాబాద్: రైతులు సాగునీరు అడిగితే రక్తం కావాలంటూ మాట్లాడిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, షాబాద్‌లో ఆరుగురిని హత్య చేసిన నరహంతకుడికి పెద్దగా తేడా కనిపించడం లేదని బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు తీవ్ర స్థాయిలో విమర్శించారు. ప్రతిపక్షాల రక్తాన్ని పంటలపై చల్లాలని, బెల్టుతో కొట్టాలని ఒక ముఖ్యమంత్రి మాట్లాడటం అత్యంత జుగుప్సాకరమని మండిపడ్డారు. హిట్లర్‌ను ఆదర్శంగా చెప్పుకునే రేవంత్ అదే తరహా హంతక భాష మాట్లాడుతున్నారని ఆరోపించారు. రైతుల పంటలను కాపాడాల్సిన ప్రభుత్వం ఈగోతో కన్నెపల్లి, దేవాదుల మోటార్లను నిలిపివేసి రాష్ట్రాన్ని కరువు వైపు నెడుతోందన్నారు. తనను జైల్లో వేసినా, తన ప్రాణం పోయినా అభ్యంతరం లేదని, కానీ వెంటనే మోటార్లు ఆన్ చేసి రైతులను ఆదుకోవాలని సీఎంకు విజ్ఞప్తి చేశారు. తెలంగాణ భవన్‌లో ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

### గోదావరిలో నీళ్లు ఉన్నా ఎత్తడం లేదు

గోదావరిలో ప్రస్తుతం లక్ష క్యూసెక్కులకు పైగా వరద ప్రవహిస్తున్నా ప్రభుత్వం కావాలనే నీటిని ఎత్తడం లేదని

- మిగతా 2వ పేజీలో



# నేడు దేవాదులకు సీఎం

డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులతో కలిసి పరిశీలన

భూసేకరణ, ఇతర అంశాలపై అక్కడే సమీక్ష

తర్వాత హైదరాబాద్‌లో రాష్ట్ర ఎంపీలతో భేటీ

అన్ని పార్టీల పార్లమెంటు సభ్యులకు ఆహ్వానం 2లో

రాష్ట్రానికి అందాల్సిన నిధులు, ప్రాజెక్టుల అంశాన్ని పార్లమెంటులో లేవనెత్తే అంశంపై చర్చ

కాంగ్రెస్ ఎంపీలతో రేవంత్‌రెడ్డి ప్రత్యేక భేటీ!

# 20 లక్షలకు డీల్?

షాబాద్ హత్యల నిందితుడి నుంచి పోలీసులు తీసుకున్నట్లు ఆరోపణలు



దాంతోనే పోక్సో కేసులో బెయిల్ వచ్చే సెక్షన్లు!..

అరెస్టు చేయకుండా న్యాయపరంగా సహకారం

ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం..

### డీజీపీ ఆదేశాలూ బేఖాతరు!

హైదరాబాద్, జూలై 12: రంగారెడ్డి జిల్లా షాబాద్‌లో ఆరు హత్యలు చేసిన నిందితుడిపై పోక్సో కేసు విషయంలో స్థానిక పోలీసులు సరిగా వ్యవహరించలేదా? అతని వద్ద పెద్దమొత్తంలో వసూలు చేసి.. బెయిల్ వచ్చే సెక్షన్ల నమోదు చేశారా? ఇప్పుడు అందరి నోటా ఇవే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నిందితుడు రాజ్‌కుమార్ నుంచి రూ.20 లక్షలు తీసుకొని అతనికి సహకరించారని స్థానికులు ఆరోపిస్తున్నారు. దాంతోనే అతడు బెయిల్ తెచ్చుకొని అత్యంత కిరాతకంగా ఆరుగురిని హత్య చేశాడని అంటున్నారు. ఈ ఘటనతో రాష్ట్రంలో పోక్సో కేసుల దర్యాప్తు, పర్యవేక్షణ జరుగుతున్న తీరుపై పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. ఈ విషయంలో సాక్షాత్తూ రాష్ట్ర డీజీపీ ఆదేశాలను కూడా బేఖాతరు చేస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. బాలలపై లైంగిక నేరాలకు సంబంధించిన పోక్సో కేసులు నమోదైన తర్వాత తప్పనిసరిగా ఆ కేసులను డీఎస్పీ లేదా ఏసీపీ స్థాయి అధికారి

- మిగతా 2వ పేజీలో

# నీళ్లు అడిగితే రక్తం కావాలా?

(మొదటి పేజీ తరువాయి)

హరీశ్ ఆరోపించారు. మేడిగడ్డ గేట్లు మూయకుండానే కన్నెపల్లి మోటార్లు నడపొచ్చని, ఇదే విషయాన్ని నిపుణులు, రిటైర్డ్ ఇంజనీర్లు, ఇరిగేషన్ అధికారులు కూడా ప్రభుత్వానికి స్పష్టం చేశారని తెలిపారు. కేవలం రూ.8.5 కోట్లతో కాఫర్ డ్యామ్ నిర్మించి నీటిని ఎల్లంపల్లికి తరలించొచ్చని అధికారులు సూచించినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై చేసిన దుష్ప్రచారం బయటపడుతుందనే భయంతోనే మోటార్లు ఆన్ చేయడం లేదని విమర్శించారు. ఎల్లంపల్లి ప్రాజెక్టును పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకొచ్చింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, ఇప్పుడు నీటిని ఎత్తకపోతే ఎన్టీపీసీ, సింగరేణి, హైదరాబాద్ తాగునీటి అవసరాలు దెబ్బతినడంతోపాటు థర్మల్ విద్యుత్ ఉత్పత్తి నిలిచిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. మేడిగడ్డపై నివేదిక ఇచ్చిన ఎన్‌డీఎస్ఏ అధికారులే పోలవరం ప్రాజెక్టులో రూ.వేల కోట్ల నష్టానికి బాధ్యులని హరీశ్ ఆరోపించారు.

### కేసీఆర్ హయాంలోనే వ్యవసాయ విప్లవం

కాంగ్రెస్ పాలనలో 6.64 లక్షల ఎకరాలకు మాత్రమే సాగునీరు అందగా, బీఆర్ఎస్ హయాంలో 48.74 లక్షల ఎకరాలకు నీరందించామని హరీశ్ పేర్కొన్నారు. దేవాదులలో పూర్తిస్థాయిలో మోటార్లు నడపకుండా, గోదావరి జలాలను కిందకు వదిలి పట్టిసీమకు మేలు చేస్తూ సీఎం తన రాజకీయ గురువు చంద్రబాబుకు గురుదక్షిణ ఇస్తున్నారని ఆరోపించారు. రైతుల ప్రయోజనాల కంటే రాజకీయ కక్షలకు ప్రాధాన్యం ఇవ్వొద్దని, వెంటనే కన్నెపల్లి, దేవాదుల మోటార్లను పూర్తిస్థాయిలో ప్రారంభించాలని డిమాండ్ చేశారు.

# 19న అఖిలపక్ష భేటీ

(మొదటి పేజీ తరువాయి)

సంబంధించి ప్రభుత్వం అఖిలపక్షానికి వివరించనుంది. చర్చ చేపట్టే అవకాశం ఉంది. కాగా టీఎంసీ ఎంపీలు ఇతర పార్టీలో విలీనమై తమకు లోక్‌సభలో ప్రత్యేక స్థానం కావాలని కేంద్రాన్ని కోరుతున్నారు. మరో ముగ్గురు రాజ్యసభ పదవులకు రాజీనామాలు సమర్పించి బీజేపీలో చేరారు. యూబీటీలోని లోక్‌సభ ఆరుగురు ఎంపీలు చేరారు. రాజ్యసభలోని ఏడుగురు ఆప్ ఎంపీలు బీజేపీలో చేరారు. పార్టీలను వీడడం పట్ల కూడా ఎంపీలపై వేటు వేయాలని ప్రతిపక్షాలు గందరగో ళం సృష్టించే అవకాశం ఉంది. మరోవైపు దేశవ్యాప్తంగా పలు పరీక్షా పత్రాలకు సంబంధించిన పేపర్లు లీక్ కావడం, కేంద్ర విద్యాశా ఖ మంత్రి రాజీనామా చేయాలనే డిమాండ్, వాంగ్‌చుక్, కాక్రోచ్ పార్టీ ధర్నాలు, ఆందోళనలు, ముఖ్యంగా అయోధ్య రామ మంది రం విరాళాల చోరీ, నిరుద్యోగం, పెట్రోల్- డీజిల్, గ్యాస్ ధరల్లో పెరుగుదల, ద్రవ్యోల్బణం వంటి అంశాలను ప్రతిపక్షాలు లేవనెత్తే అవకాశం ఉంది. ఇంకోవైపు ఇథనాల్, తీవ్రమైన నేరాలకు సంబంధించిన 130వ రాజ్యాంగ సవరణ బిల్లు అంశాలు కూడా చర్చకు వచ్చే ఆస్కారం ఉంది. ఒకే దేశం ఒకే ఎన్నిక, ఎఫ్‌సీఆర్, వికసిత్ భారత్ శిక్షా అధిష్ఠాన్, యాంటీడోపింగ్, సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్య పెంచే ఆర్డినెన్స్, వేతనాల కేంద్ర నియామావళి, కార్పొరేట్ చట్టం, సెక్యూరిటీస్ మార్కెట్ కోడ్ లాంటి బిల్లులపై చర్చించే అవకాశం ఉంది. కాగా జూలై 20న మొదలై ఆగస్ట్ 13వరకు సమావేశాలు కొనసాగుతాయి.

# నేడు దేవాదులకు సీఎం

## డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులతో కలిసి పరిశీలన

## భూసేకరణ, ఇతర అంశాలపై అక్కడే సమీక్ష

## తర్వాత హైదరాబాద్‌లో రాష్ట్ర ఎంపీలతో భేటీ

## కాంగ్రెస్ ఎంపీలతో రేవంత్‌రెడ్డి ప్రత్యేక భేటీ!

హైదరాబాద్/ఏటూరునాగారం, జూలై 12 : దేవాదుల ప్రాజెక్టు పురోగతి, నీటి విడుదల, ఇంకా చేపట్టాల్సిన పనులను పరిశీలించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి సోమవారం ప్రాజెక్టు పర్యటనకు వెళుతున్నారు. ఆయనతో పాటుగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సాగునీటి శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఇతర శాఖల మంత్రులు పొంగులేటి, తుమ్మల నాగేశ్వర్‌రావు, పొన్నం ప్రభాకర్, సీతక్క కూడా వెళ్లనున్నారు. ఆదివారం సీఎం నివాసంలో జరిగిన భేటీలో దేవాదుల పరిశీలన, కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి బీఆర్ఎస్ నేతల విమర్శలు, కొద్ది రోజుల్లో ప్రారంభం కానున్న పార్లమెంటు సమావేశాలపై సీఎం, మంత్రులు చర్చించారు. ఈ సందర్భంగా సోమవారం దేవాదులకు వెళ్లాలని నిర్ణయించారు. ములుగు జిల్లాలోని దేవాదుల ప్రాజెక్టు నుంచి ప్రస్తుతం రిజర్వాయర్లను నింపే కార్యక్రమం జరుగుతోంది. ఈ నెల 18 కల్లా ప్రాజెక్టు కింద ఉన్న అన్ని రిజర్వాయర్లను నింపాలని సాగునీటి శాఖ లక్ష్యంగా పెట్టుకుంది. ఆ కార్యక్రమం పురోగతితోపాటు దేవాదుల పంపుహౌస్, ఇన్‌టేక్ వెల్ పనుల పురోగతిని, నీటి తరలింపు సామర్థ్యాన్ని సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రులు పరిశీలిస్తారు. అలాగే ఏఐబీపీ పథకం కింద నడుస్తున్న ఈ ప్రాజెక్టుకు సంబంధించి భూసేకరణ, ఇతర అంశాలపైనా అక్కడే సమీక్ష నిర్వహించనున్నారు. దేవాదుల పర్యటన అనంతరం సీఎం, మంత్రులు తిరిగి హైదరాబాద్‌కు చేరుకుంటారు.

### తెలంగాణ ఎంపీలతో ప్రత్యేక భేటీ

ఈ నెల 20 నుంచి పార్లమెంటు వానాకాల సమావేశాలు మొదలవుతున్న నేపథ్యంలో.. సీఎం రేవంత్‌రెడ్డి సోమవారం రాష్ట్రానికి చెందిన అన్ని పార్టీల ఎంపీలతో భేటీ ఏర్పాటు చేశారు. దేవాదుల నుంచి తిరిగి వచ్చాక ప్రజాభవన్‌లో నిర్వహించే సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కూడా పాల్గొంటారు. దీనికి కాంగ్రెస్ లోక్‌సభ, రాజ్యసభ సభ్యులతోపాటు, బీజేపీ, ఎంఐఎం లోక్‌సభ సభ్యులను, బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యులను ఆహ్వానించారు. భేటీలో వివిధ ప్రాజెక్టులు, కార్యక్రమాలకు సంబంధించి రాష్ట్రానికి రావాల్సిన పెండింగ్ నిధుల వివరాలను ఎంపీలకు అందిస్తారు. నిధుల సాధనకు కార్యాచరణపై చర్చిస్తారు. ఈ సమావేశం అనంతరం భట్టి నివాసంలో కాంగ్రెస్ ఎంపీలతో రేవంత్, భట్టి ప్రత్యేకంగా డిన్నర్ భేటీ నిర్వహించనున్నారు. ఏయే ఎంపీలు, ఏయే అంశాలపై పార్లమెంటులో మాట్లాడాలనే దానిపై దిశానిర్దేశం చేయనున్నారు.

# కొత్త ఓటర్ల నమోదు ఇక కఠినం!

## గత సర్ జాబితాలో తమ/బంధువుల పేర్లు ఉండాల్సిందే

- ఓటరు/ బంధువు పేరు, నియోజకవర్గం, పార్ట్, సీరియల్ నంబర్లు ఇవ్వాలి
- ఈ మేరకు ఫారం--6తో పాటు స్వీయ ధ్రువీకరణ తప్పనిసరి
- సర్ 2026 ముసాయిదాలో కొత్త ఓటర్ల నమోదుకు కఠిన నిబంధనలు
- సర్ 2026 ముగిశాక సైతం కొనసాగించే అవకాశం



హైదరాబాద్: ఓటర్ల జాబితాలో పేరు లేదా? కొత్త ఓటరుగా నమోదు చేసుకోవాలనుకుంటున్నారా? అయితే, మీ పేరైనా లేదా మీ బంధువుల పేర్లయినా చివరిసారిగా నిర్వహించిన ఓటర్ల జాబితా ప్రత్యేక విస్తృత సవరణ(సర్)లో తప్పనిసరిగా ఉండాల్సిందే. కొత్త ఓటర్ల నమోదు కోసం ఫారం--6 దరఖాస్తుతోపాటుగా సమర్పించాల్సిన స్వీయ ధ్రువీకరణ ఫార్మాట్‌లో ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం తాజాగా మార్పులు చేసింది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా జరుగుతున్న మూడో విడత సర్, 2026లో భాగంగా త్వరలో ప్రచురించనున్న ముసాయిదా ఓటర్ల జాబితాలో చోటు కోసం ప్రస్తుతం ఎక్కడా ఓటరుగా లేని వ్యక్తులు ఫారం--6 దరఖాస్తుతో పాటు ఈ మేరకు స్వీయ ధ్రువీకరణ పత్రాన్ని సమర్పించాల్సి ఉంటుంది. దీంతో కొత్త ఓటర్ల నమోదు నిబంధనలు మరింత కఠినమయ్యాయి. రాష్ట్రంలో చివరిసారిగా 2002లో సర్ నిర్వహించగా, మళ్లీ ఈ ఏడాది నిర్వహిస్తున్నారు. ప్రస్తుత సర్‌లో కొత్త ఓటరుగా నమోదు కోసం ఫారం--6 దరఖాస్తుతోపాటు స్వీయధ్రువీకరణలో తమ లేదా తమ కుటుంబ సభ్యుల 'సర్--2002'ఓటు వివరాలను సమర్పించాలి.

### డిక్లరేషన్ ఫారమ్‌లో ఏముంటుంది?

దరఖాస్తుదారులు ఈ డిక్లరేషన్ ఫారంలో పేరు, తల్లిదండ్రుల వివరాలు, గత 'సర్'ఓటర్ల జాబితాలో తమ పేరు/తమ బంధువుల (తల్లి/తండ్రి) పేరు ఉన్నట్లయితే, సంబంధిత అసెంబ్లీ నియోజకవర్గం నంబర్, పోలింగ్ కేంద్రం(పార్ట్) నంబర్, సీరియల్ నంబర్‌ను రాయాలి. ఒకవేళ ఈ వివరాలు లేని పక్షంలో, ఆ విషయాన్ని ఫారంలో స్పష్టంగా పేర్కొనాలి. ఆన్‌లైన్ లో ఓటరుగా నమోదు కోసం ఫారం-6 నింపుతున్నప్పుడు, పైన పేర్కొన్న స్వీయ ధ్రువీకరణను పూర్తి చేయకపోతే దరఖాస్తు ప్రక్రియ ముందుకు కదలదు.

దరఖాస్తుదారుడు తన సంతకంతో స్వీయ ధ్రువీకరణ సమర్పిస్తేనే ఫారం-6ను పరిగణనలోకి తీసుకుంటారు. లేకుంటే దరఖాస్తు బుట్టదాఖలే. ఇక డిక్లరేషన్ ఫారంలో దరఖాస్తుదారులు అందించే వివరాలను బూత్‌స్థాయి అధికారులు (బీఎల్ఓ) గత సర్ డేటాబేస్‌తో సరిచూస్తారు. ఒకవేళ వివరాలు సరిపోలకపోతే లేదా అందుబాటులో లేకపోతే, అటువంటి దరఖాస్తుదారులకు అధికారులు నోటీసులు జారీ చేస్తారు. అప్పుడు దరఖాస్తుదారులు తమ నివాస, వయసు ధ్రువీకరణ కోసం కేంద్ర ఎన్నికల సంఘం నిర్దేశించిన 11 రకాల పత్రాలను (జనన ధ్రువీకరణ పత్రం, పాస్‌పోర్ట్, ఆధార్, విద్యా సంబంధిత సర్టిఫికెట్లు) సమర్పించాల్సి ఉంటుంది.

### సర్ తర్వాత కూడా తప్పనిసరి?

ప్రస్తుతం నిర్వహిస్తున్న సర్-2026 కార్యక్రమాన్ని దృష్టిలో పెట్టుకుని ఈసీ ఈ కొత్త నిబంధనను తీసుకొచ్చినా, సర్ ముగిసిన తర్వాత భవిష్యత్తులో సమర్పించే కొత్త ఓటర్ల నమోదు దరఖాస్తులకీ తప్పనిసరి చేసే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. సర్-2002 లేదా సర్-2026 ఓటర్ల జాబితాలో తమ పేరు లేదా బంధువుల పేర్లు కలిగి ఉన్న వ్యక్తులే భవిష్యత్తులో కొత్త ఓటర్ల నమోదు కోసం దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని ఈసీ ప్రకటించే అవకాశం ఉంది. ఈ మేరకు ఫారం-6తోపాటు గత 'సర్'వివరాలను స్వీయ ధ్రువీకరణ రూపంలో సమర్పించాల్సి రావచ్చు.

# మళ్లీ భగ్గుమన్న పశ్చిమాసియా

(మొదటి పేజీ తరువాయి)

నౌకలో మొత్తం 11 మంది భారతీయ నావికులు ఉన్నారు. వారిలో 10 మందిని రక్షించగా, ఒకరు గల్లంతయ్యారు. అతడి ఆచూకీ ఇంకా తెలియరాలేదు. ఈ ఘటనలో మొత్తంగా 23 మందిని కాపాడారు. వాణిజ్య నౌకపై ఇరాన్ దాడిని భారత ప్రభుత్వం తీవ్రంగా ఖండించింది. గల్లంతైన నావికుడి కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు భారత విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో వెల్లడించింది. మస్కట్‌లోని ఒమన్ అధికారులతో కలిసి ఇండియన్ ఎంబసీ గాలింపు చర్యలను సమీక్షిస్తోంది. ఇరాన్ దాడిలో నౌక వెంటనే మంటల్లో చిక్కుకుంది. హార్మూజ్ జలసంధిని మరోసారి మూసివేసినట్లు ప్రకటించడానికి కొద్దిసేపటి ముందు హెచ్చరికగా జరిపిన దాడికి ఇరాన్ అభివర్ణించింది. ఈ దాడిలో సైప్రస్ జెండా కలిగిన జీఎఫ్ఎస్ గెలాక్సీ నౌక అగ్?నకి ఆహూతయ్యింది. హార్మూజ్‌లో అది అనుమతి లేని మార్గంలో ప్రయాణిస్తోందని ఇరాన్ పేర్కొంది. ఈ ఘటన పట్ల ఎవరైనా ప్రతీకార చర్యకు దిగితే తమ ప్రతిస్పందన తీవ్రస్థాయిలో ఉంటుందని హెచ్చరించింది. మరోవైపు జీఎఫ్ఎస్ గెలాక్సీపై జరిగిన దాడిని కారణంగా చూపుతూ అమెరికా సైన్యం ఇరాన్‌పై మరో విడత దాడులు చేపట్టింది. ఈ వారంలో ఇరాన్ లక్ష్యాలపై అమెరికా జరిపిన దాడుల్లో ఇది మూడోది. ఆదివారం తెల్లవారుజామున ఇరాన్‌లోని సుమారు 140 సైనిక లక్ష్యాలపై అమెరికా దాడులుచేసింది. ఇరాన్ క్షిపణి, డ్రోన్ స్థావరాలు, నౌకాదళ సామర్థ్యాలు, మందుగుండు సామగ్రి నిల్వ సౌకర్యాలు, కమ్యూనికేషన్ నెట్‌వర్క్‌లు, తీరప్రాంత నిఘా కేంద్రాలపై దాడులు చేశామని అమెరికా సెంట్రల్ కమాండ్ ఆదివారం వెల్లడించింది. ఇరాన్‌లోని అత్యంత కీలకమైన ఖెష్మ్ దీవిపై ఆదివారం మధ్యాహ్నం నుంచి వరుస దాడులు జరుగుతున్నట్లు సమాచారం. ఇరాన్ అధికార వార్తా సంస్థ ఈ విషయం ప్రకటించింది. దీవిలోని సైనిక లక్ష్యాలపై కనీసం డజను దాడులు జరిగినట్లు తెలిపింది.

### ఇరాన్ ప్రతిదాడులు

అమెరికా తాజా దాడుల పట్ల ఇరాన్ వెంటనే ప్రతిచర్యకు దిగింది. ఆదివారం ఉదయం బహ్రెయిన్, కువైట్, ఖతార్, యూఏఈ, ఒమన్‌లపై వైమానిక దాడులకు దిగింది. అమెరికా సైనిక స్థావరాలు, మౌలిక సదుపాయాలే లక్ష్యంగా క్షిపణులు, డ్రోన్లు ప్రయోగించింది. ఇరాన్ ప్రయోగించిన పలు క్షిపణులను మార్గమధ్యంలోనే అడ్డుకున్నట్లు ఖతార్ సైన్యం ప్రకటించింది. పొరుగున ఉన్న యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లో పేలుళ్ల శబ్దాలు వినిపించాయి. ఖతర్‌లో ఇరాన్ దాడులను అడ్డుకునే క్రమంలో పడిన గగనతల రక్షణ వ్యవస్థ శకలాల కారణంగా ఒక చిన్నారితో సహా ముగ్గురు వ్యక్తులు గాయపడ్డారు. ఇరాన్ క్షిపణులను మధ్యలోనే ధ్వంసం చేశామని కువైట్ వెల్లడించింది. అమెరికా దూకుడుపై ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ మొహమ్మద్ బఘేర్ గాలిబాఫ్ ఆగ్రహం వ్యక్తంచేశారు. నౌకలు అనుమతి లేని మార్గాల్లో ప్రయాణిస్తున్నాయని ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ ఆరోపించింది. వాటిలో ఒకనౌకపై ముందస్తు హెచ్చరికగా కాల్పులు జరపాల్సి వచ్చిందని తెలిపింది. హార్మూజ్‌ను మూసేశామని పేర్కొంది. అయితే హార్మూజ్ తెరచే ఉందని అమెరికా పేర్కొంది.

### వచ్చేవారం జనం ముందుకు మొజ్తబా!

ఇరాన్ నూతన సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేనీ వచ్చేవారం ప్రజల ముందుకు రాబోతున్నట్లు తెలుస్తోంది. దివంగత సుప్రీంలీడర్ అయతొల్లా అలీ ఖమేనీ సంస్మరణ సభను వచ్చేవారం నిర్వహించబోతున్నట్లు ఇరాన్ ప్రభుత్వం వెల్లడించింది. ఈ నెల 23న సాయంత్రం 5 గంటల నుంచి 7 గంటల దాకా ఈ సభ జరుగనుంది. అయితే, ఈ కార్యక్రమానికి మొజ్తబా హాజరవుతారా? లేదా? అనే దానిపై ప్రభుత్వం ఎలాంటి ప్రకటన చేయలేదు.

### నౌకలపై ఎలాంటి ఆంక్షలు వద్దు: భారత్

హార్మూజ్‌లో వాణిజ్య నౌకలపై దాడులు జరుగుతుండటంపై భారత విదేశాంగ శాఖ ఆందోళన వ్యక్తంచేసింది. ఉద్రిక్తతలను తక్షణమే తగ్గించాలని, ఆ ప్రాంతంలో శాంతి, స్థిరత్వం తిరిగి నెలకొనేలా దౌత్యపరమైన పరిష్కారం కోసం జరుగుతున్న చర్చలను విజయవంతంగా ముగించాలని విన్నవించింది. హార్మూజ్‌లో నౌకలపై ఎలాంటి ఆంక్షలు విధించరాదని స్పష్టంచేసింది. వాణిజ్య నౌకాయానం, పౌర మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకోవడం వెంటనే ఆపాలని పేర్కొంది. అంతర్జాతీయ చట్టానికి అనుగుణంగా అంతర్జాతీయ జలమార్గాల ద్వారా స్వేచ్ఛాయుతమైన. నిరాటంకమైన నౌకాయానం, వాణిజ్యాన్ని వీలైనంత త్వరగా పునరుద్ధరించాలని కోరింది.

# 20 లక్షలకు డీల్?

(మొదటి పేజీ తరువాయి)

పర్యవేక్షించాలని, ఇందులో ఏమాత్రం అలసత్వాన్ని సహించేది లేదని డీజీపీగా బాధ్యతలు చేపట్టిన వెంటనే సీవీ ఆనంద్ రాష్ట్ర పోలీసులకు స్పష్టంగా చెప్పారు. రాష్ట్రంలోని ఎస్సై నుంచి యూనిట్ ఆఫీసర్ (కమిషనర్ లేదా ఎస్పీ) వరకు ఇటీవల ఆన్‌లైన్‌లో ఆయన రెండుసార్లు సమీక్ష నిర్వహించారు. నేరాల నమోదు, పర్యవేక్షణ, నమోదైన నేరాలను ఎప్పటికపుడు ఆన్‌లైన్‌లోని సిటిజన్ చార్టర్‌లో అప్‌లోడ్ చేసే విషయంలో నిర్లక్ష్యాన్ని సహించేది లేదని డీజీపీ స్పష్టం చేశారు. డీజీపీగా ఎవరున్నా.. పోలీసుశాఖలో అమలవుతున్న స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్(ఎస్‌వోపీ) ప్రకారం.. పోక్సో కేసులు నమోదైన తర్వాత బాధిత బాలికకు, ఆమె కుటుంబానికి రక్షణ కల్పించి, వారికి భరోసా ఇవ్వడం పోలీసుల ప్రాథమిక బాధ్యత. మరోవైపు నిందితుల మానసిక స్థితిని పరిశీలించడం, నేరతీవ్రత ఆధారంగా వారిపై నిఘా పెట్టడం స్థానిక పోలీసులు చేయాల్సి ఉంటుంది. దీనిని ఎప్పటికప్పుడు సంబంధిత ఇన్‌స్పెక్టర్, ఏసీపీ మానిటరింగ్ చేయాలి. జిల్లా అధికారి క్రమం తప్పకుండా పోక్సో కేసుల నమోదు, దర్యాప్తుపై సమీక్షలు నిర్వహించాలి. అయితే ఈ మార్గదర్శకాలను పాటించడంలో పోలీసులు అనేక సందర్భాల్లో విఫలమవుతున్నారని, లాలూచీకి పాల్పడుతున్నారని తీవ్రమైన ఆరోపణలు వస్తున్నాయి. షాబాద్ పోక్సో కేసు విషయంలో బాధిత బాలిక కుటుంబసభ్యులు ఈ ఏడాది మే 16న పోలీసులకు ఫిర్యాదు చేశారు. రాజ్‌కుమార్ అనే వ్యక్తి ఏడాది నుంచి బాధితురాలిని ఫోన్‌లో మాట్లాడాలంటూ ఒత్తిడి చేస్తున్నాడని, ఆమె వెంట పడుతున్నాడని, కాలేజీకి వెళ్లే సమయంలో అడ్డుకుంటున్నాడని, ప్రేమించాలని బలవంతం చేస్తున్నాడని, తిరస్కరిస్తే చంపేస్తానని బెదిరించాడని, ఇంటివైపు సీసీ కెమెరాలు పెట్టి బాలిక కదలికలను నిరంతరం గమనిస్తునాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. అంతేకాదు.. పరీక్ష పూర్తయ్యాక బాలిక చేయి పట్టుకుని లాక్కెళ్లే ప్రయత్నం చేశాడని, తల్లి అడ్డుకోగా.. నీ భర్తను చంపినట్టే నిన్నూ చంపుతానని బెదిరించాడని తెలిపారు. ఇందులో చంపుతాననే తీవ్రమైన బెదిరింపులు ఉన్నాయి. కానీ, స్థానిక పోలీసులు మాత్రం బీఎన్‌ఎ?స సెక్షన్ 78 (వెంట పడటం), బీఎన్‌ఎ?స 351(2) తీవ్రమైన బెదిరింపులు, పోక్సో చట్టం 11, 12 (బాలికపై లైంగిక వేధింపులు) సెక్షన్లు పెట్టి చేతులు దులుపుకొన్నారు. దీనిపై నిందితుడు కోర్టును ఆశ్రయించడంతో.. ఏడేళ్లలోపు శిక్ష పడే నేరాలు కావడంతో రూ.20 వేల వ్యక్తిగత బాండ్‌తో బెయిల్ లభించింది. అయితే ఈ కేసులో నిందితుడిని స్థానిక పోలీసులు సరైన రీతిలో విచారించకుండా అతనికి న్యాయపరమైన అవకాశాలు కల్పించడానికి రూ.20 లక్షలు తీసుకున్నారని గ్రామస్థులు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. ఈ క్రమంలో స్థానిక ఎస్సైఐ, సీఐలను చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందంగా పోలీసు ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు. నిందితుడు రాజ్‌కుమార్‌పై మే 16న పోక్సో కేసు న మోదైతే.. జూన్ 12న బెయిల్ లభించింది. బెయిల్ పిటిషన్‌ను బాలిక సోదరుడు వ్యతిరేకించినా.. ఇప్పటివరకు బాధితురాలి వాంగ్మూలం నమోదు చేయలేదు. నిందితుణ్ని పోలీసులు కస్టడీలోకి తీసుకోలేదు. చేవెళ్ల నియోజకవర్గానికి చెందిన ఒక నేత నిందితుణ్ని అన్ని దశల్లో కాపాడారని స్థానికులు ఆరోపిస్తున్నారు. పైగా, ఈ కేసులో ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం స్పష్టంగా కనిపిస్తున్నా.. కిందిస్థాయి అధికారులపైనే వేటు వేయడం పోలీసుశాఖలో చర్చనీయాంశమైంది. బెయిల్ పిటిషన్ దాఖలయ్యే వరకు పోలీసులు అతణ్ని అరెస్టు చేయకపోవడం, ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం కిందకే వస్తుందని చెబుతున్నారు. బండి భగీరథ్‌పై నమోదైన పోక్సో కేసులోనూ..తొలుత ఏడేళ్ల లోపు శిక్షపడే సెక్షన్లు పెట్టినా, ఉన్నతాధికారుల పర్యవేక్షణ తర్వాత అదనపు సెక్షన్లు చేర్చారని గుర్తు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో షాబాద్ కేసులో ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపంపై విచారణ జరపాల్సి ఉందని మాజీ పోలీసు అధికారులు పేర్కొంటున్నారు.

# నేడు స్వదేశానికి భారతీయుల మృతదేహాలు

## వియత్నాం బోటు ప్రమాదం.. 15 మృతదేహాల రాకకు ఏర్పాట్లు .. ప్రమాదం నుంచి బయట పడిన 16 మంది భారత్‌కు

న్యూఢిల్లీ: వియత్నాంలోని ఫు క్వోక్ ద్వీపం సమీపంలో జరిగిన బోటు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన 15 మంది భారతీయుల మృతదేహాలు నేడు (సోమవారం) భారత్‌కు రానున్నాయి. అనంతరం ఆయా మృతదేహాలను వారి స్వస్థలాలకు చేర్చే ఏర్పాట్లు చేస్తున్నారు. ఆదివారం హోచిమిన్ సిటీలో అవసరమైన అధికారిక ప్రక్రియలు పూర్తయిన వెంటనే వాటిని భారత్‌కు పంపించనున్నట్లు భారత రాయబార కార్యాలయం వెల్లడించింది. ఒక కంపెనీకి చెందిన భారతీయ డీలర్లు శనివారం క్వోక్ ద్వీపానికి విహార యాత్రకు వెళ్లారు.

తిరుగు ప్రయాణంలో 32 మంది నలుగురు స్థానిక సిబ్బందితో కలిసి బోట్‌లో ప్రయాణిస్తుండగా, అది బోల్తా పడిన ఘటనలో 15 మంది మృతి చెందిన విషయం తెలిసిందే. వారి మృతదేహాలు చెన్నై, కొచి?చన్, విజయవాడ ఎయిర్ పోర్టులకు రానున్నాయి. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన మృతులకు సంబంధించి.. సంబంధిత జిల్లా కలెక్టర్లు మృతదేహాలను స్వీకరించే కుటుంబ సభ్యుల వివరాలను కేంద్రానికి అందజేశారు. నల్లపేట ఆదిశేషయ్య రవి తేజ మృతదేహాన్ని బెంగళూరుకు, గెల్లి జయలక్ష్మి మృతదేహాన్ని విజయవాడకు, ముడియం శ్రీధర్ మృతదేహాన్ని చెన్నైకి తరలించేలా ఏర్పాట్లు చేశారు. ప్రమాదం నుంచి బయట పడిన 17 మంది భారతీయుల్లో 16 మంది చికిత్స అనంతరం ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యి స్వదేశానికి బయలుదేరారు.

### గుండెపోటుకు గురైన గెల్లి కిషోర్

బోటు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మచిలీపట్నంకు చెందిన గెల్లి కిషోర్ ఆరోగ్య పరిస్థితి ఇంకా విషమంగానే ఉందని తెలిసింది. ఆయనకు మెదడులో రక్తం గడ్డ (బ్లడ్ క్లాట్) ఉన్నట్లు గుర్తించారు. భార్య మరణ వార్త వినగానే ఆయన గుండె పోటుకు గురైనట్లు సమాచారం. కాగా, భారీ అలతో ఒక్కసారిగా బోటు తిరగబడటం వల్లే ప్రమాదం జరిగినట్లు స్పష్టమవుతోంది. ప్రమాదాన్ని గమనించిన రక్షణ బృందాలు వెంటనే స్పందించడంతో 21 మందిని రక్షించగలిగాయి. మిగతా 15 మంది ఊపిరాడక నీళ్లు మింగడం వల్లే మృత్యువాత పడినట్లు తెలుస్తోంది.

# ఎవరు ఉద్యమ కారులు? ఏమిటి కొల మానం!

## మలి దశ తెలంగాణ ఉద్యమానికి 28ఏళ్ళు

మలి దశ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం లో పాల్గొని ముక్యంగా పనిచేసి నష్ట పోయిన ఉద్యమ కారులను గుర్తించి వారికి ఏదైనా ప్రయోజనం కల్పించాలనే తలంపుతో ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం కేశవరావు, కోదండరాం, అద్దంకి దయాకర్ ప్రబృతుల తో ఒక కమిటీని వేసింది.

అయితే దాని విధి విధానాలు, ఉద్యమ కారుల గుర్తింపు క్యాటగిరిలు ఎలా ఉండ బోతున్నాయో కానీ అన్ని ఏరియాలలో జిల్లాల లో తెలంగాణ ఉద్యమకారుల సమావేశాలు పెట్టి చర్చలు పెడుతూ ఆధిపత్య భావన ల తో పరస్పర వాగ్వి వాదనలకు దిగుతూ దూశించు కుంటున్నారు. ఇలా వాగ్వి వాదాలకు దిగు తున్నవారు వివిధ రాజకీయ పార్టీలకు, వాటి అనుబంధ సంస్థ లకు చెందిన వారే ప్రధానంగా ఉంటున్నారు. అయితే కేశవ రావు గారు ఇటీవల మూడున్నర కోట్ల మంది ఉద్యమ కారులంటే అందరికి పెన్షన్ లు, భూములు యిస్తారా అంటూ చేసిన వాక్యలు భిన్నంగా ప్రచార మయ్యాయి.అలా అన్నప్పుడు మరి ఉద్యమకారులు ఎవరు, దానికి కొల మానమేమిటి అనే సందేహాలు కూడ వ్యక్త మవుతున్నాయి.

ఇలా ఉంటే ఇప్పుడు జరిగే పరిశీలన వలన నిజంగా తెలంగాణ ఉద్యమం లో మొదటి నుంచి పాల్గొని భౌతికంగా, ఆర్థికంగా కానీ ఉద్యోగ పరంగా నష్ట పోయిన వారికి ఏమైనా మేలు జరుగుతుందా లేక రాజకీయ అండ దండల తో పిరాయింపు దారులకు, కుల బలం, ధన బలం తో మే మే అసలు ఉద్యమ కారులమని చెప్పు కుని జబ్బలు ఎగరేసే వాళ్ళ కు ప్రయోజనం ఉంటుందా ననే సందేహాలు కూడ కలుగు తున్నాయి.

1969లో ప్రత్యేక తెలంగాణ ఉద్యమం విషాదంగా ముగిసింది.

1996తర్వాత తిరిగి తెలంగాణ రాష్ట్ర ఆకాంక్ష ల తో మలి దశ ఉద్యమం మొదలై పడి లేస్తూ వచ్చింది. భువన గిరి లో "ధగా పడ్డ తెలంగాణ "ఆవిష్కరణ సభ తర్వాత 1998 జూలై 5,6తేదీల లో రెండు రోజుల పాటు ఆలిండియా పీపుల్స్ రెసిస్టెన్స్ ఫోరమ్( ఏ ఐ పి ఆర్ ఎఫ్ )ఆధ్వర్యం లో వరంగల్ లోని మెడికల్ కాలేజ్ వద్ద గల రామకృష్ణ థియేటర్ లో జరిగిన వరంగల్ డిక్లిరేషన్ సభ తో ఉద్యమానికి అంకు రార్పణ జరిగింది. ఈ సభ లో పాల్గొన్న 56ప్రజా సంఘాల తో డిక్లిరేషన్ సభ ఏర్పాటై తీర్మాణాలు చేసింది.

జి ఎన్. సాయిబాబా అధ్యక్షత న జరిగిన సభ జరుగ గా ప్రొఫెసర్స్ జయ శంకర్, కేశవ రావు జాదవ్, గద్దర్, వరవరరావు, కాశ్మీర్ జె కే ఎల్ ఎఫ్



వ్యాస కర్త :
ఏబూసి ఆగయ్య
ఉద్యమకాలంలో( కన్వీనర్ : సింగరేణి జె ఏసి, బి హెచ్ పి ఎల్. కన్వీనర్ :తెలంగాణజనసభ అదలాబాద్ తూర్పు జిల్లా)
సెల్ 9849157969.

నుంచి తది తర నేతలు వక్తలు పాల్గొన్నరు.వేలాది మంది తో భారీ ర్యాలీనిర్వహించి , హన్మకొండ లో బహిరంగ సభ నిర్వహించారు.

ఈ సభ తీర్మాణాల నుంచే తర్వాత తెలంగాణ జనసభ ఏర్పడిశీది. జనసభ అన్ని జిల్లాల లో సభలు పెట్టి, సదస్సులు నిర్వహించి ఉద్యమాన్ని విస్త రించింది. మండలాల వారీగా జన చైతన్య యాత్రలు నిర్వ హించి తెలంగాణ వెనుక బాటు పై అవగాహన ప్రజల్లో పెంచింది. మరో వైపు తెలంగాణ ఇన్ఫర్మేషన్ ట్రస్ట్ ద్వారా గాదె ఇన్నయ్య ఆధ్వర్యం లో పుస్తకాలు, కర పత్రాలు తో జనం లో ప్రచారం చేస్తుండగా ఐక్య వేదిక ద్వారా జయ శంకర్, జాదవ్, బియ్యాలా జనార్దన్ రావు గార్లు సదస్సు లు ఏర్పాటు చేస్తు రాష్ట్ర ఏర్పాటు కోసం అవగాహన కల్పిస్తూ వచ్చారు . క్రమంగా తెలంగాణ రాష్ట్రశీ ఏర్పడాలనే కార్యక్రమాలు బలపడుతుండగానే అప్పటి టి డి పి ప్రభుత్వం తెలంగాణ ఉద్యమాన్ని తీవ్రంగా అణిచి వేయాలనే చర్యలు చేపట్టింది. తెలంగాణ జనసభ, కళా సమితి కి చెందిన

బెల్లి లలిత ను 1999 మే లోదారుణ హత్య గావించ బడింది. 1997లో గద్దర్ పై కాల్పులు జరుగ గా కోలుకుని తెలంగాణ ఉద్యమ డిక్లిరేషన్ సభ నుంచి వేదిక పై ప్రత్యక్ష మయ్యారు.

జనసభ కు చెందిన సుదర్శన్ ను, వసంత్ ను



చంపేశారు. జిల్లాల లో పని చేస్తున్న జనసభముక్య నాయకత్వాన్ని అరెస్ట్ లు చేసి జైలు కు పంపి ఉద్యోగాల నుంచి కూడ సస్పెండ్ చేసారు.

ఈ తరుణం లో మరోవైపు తెలంగాణ ఉద్యమం రాజకీయ ప్రక్రియ తో మొదలయింది. 2001 ఏప్రిల్27న కెసిఆర్ నాయకత్వం లో టి ఆర్ ఎస్ ఆవిర్భ వించింది.

జయశంకర్ సార్,సూచన లతో ఇన్నయ్య వంటి వారు కెసిఆర్ తో కలిసి తెలంగాణ ఉద్యమానికి కొత్త ఊపును, ఉత్సహాన్ని కలిగించి నారు టి ఆర్ ఎస్ కు మాస్ ఫాలోయింగ్ తీసుకొచ్చారు.

టి ఆర్ ఎస్ ఆధ్వర్యం లో తెలంగాణ సాధన కు శాంతి యుత ప్రయత్నం, పోరాటం గల్లి నుంచి ఢిల్లీ దాక మొదలైంది.

టి ఆర్ ఎస్ లో రాజకీయ నాయకుల చేరికలు పెరిగాయి. ఎన్నికలు రాజకీయాలు తెలంగాణ ఒక వైపు నడుస్తూ బలహీన పడుతూ లేస్తూ వచ్చింది. టి ఆర్ ఎస్ లో చేరిన రాజకీయ నాయకులు చాలా మంది వెంటనే వై ఎస్ రాజశేఖర్ రెడ్డి కి అమ్ముడు పోయి నష్టం చేసారు. మధ్యలో వచ్చిన ఉప ఎన్నికల సమయం లో ప్రజలు టి ఆర్ ఎస్ కు ఓట్లు వేస్తూ తెలంగాణ వాదన్ని బలపరుస్తూ వచ్చారు.

ఈ విధంగా తెలంగాణ వాదాన్ని రాజ కీయ నేతలు మరిచినా జనం మద్ద తీస్తూ బలమైన ఉద్యమ నిర్మాణానికి తోడ్పాటు నందించారు.

మరో వైపు సాంస్కృతిక కార్య క్ర మాల తో ఊ పు ను, చైతన్యాన్ని రగిలించారు.

అలా పడి లేస్తున్న ఉద్యమం కెసిఆర్ దీక్ష ల తర్వాత 2009నుంచి మరో రూపం దాల్చింది.

తెలంగాణ సమాజ మంతా క్రమంగా ఉద్యమ బాట పట్టారు అన్ని వర్గాల ప్రజలు ఉద్యమ కార్యక్రమాలతో ముందుకు వచ్చారు.

ఇక టి ఆర్ ఎస్ ఒకటే కాకుండ సిపిఎం మినహా అన్ని రాజకీయ పార్టీలు ఉద్యమం లోకి కలిసి వచ్చాయి. రాజకీయ ఐక్య కార్యాచరణ కమిటీ( జె ఏ సి )ఏర్పడింది.

కుల సంఘాలు, విద్యార్థి, యువజన, ఉద్యోగ సంఘాలు, కార్మిక సంఘాలు, లాయర్లు, డాక్టర్ లు టీచర్లు, వృత్తి సంఘాలు, జాతులు, మైనార్టీ సంస్థలు, మహిళ సంఘాలు ఒక రేమిటి సమస్త తెలంగాణ మానవులు ఉద్యమం లో కదిలి, కలిసి వచ్చిండ్లు.

దేశంలో ఒక రాజ కీయ అంశం పై ఇంత స్వచ్ఛందంగా కలిసి ఉద్యమించిన సందర్భం ఏది లేదనే చెప్పాలి.

టి ఆర్ ఎస్ ఏర్పడిన తర్వాత తల్లి తెలంగాణపార్టీ , సాధన సమితి లు అందులో చేరగా, జనసభ అణిచివేత కు గుర య్యింది. దాని కొన సాగింపు గా ఏర్పడిన ప్రజా ఫ్రంట్ కూడ అదే పరిస్థితి ఎదుర్కొన్నది.

ఇక కొన్ని ప్రధాన సంస్థ లలో జె ఏ సి లు ఏర్పడ్డాయి. కోదండరాం ఛైర్మెన్ గా రాజకీయ జె ఎ సి, అందులో భాగంగా సింగరేణి జె ఏ సి, ఆర్టీసీ జె ఏ సి, లాయర్ల, డాక్టర్ ల జె ఏ సి, కాక తీయ, ఉస్మానియా ల విద్యార్థి జె ఏ సి, తెలంగాణ ఉద్యమాన్ని బలంగా నడిపాయి. తరగతి గధుల నుంచి పొలం గట్ల నుంచి, బొగ్గు పొరల నుంచి ఉద్యమం ఊపందుకున్నది.

మిలీనియం మార్చ్, సాగర హారం, సకల జనుల సమ్మె లతో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల ను తెలంగాణ ఉద్యమం కదిలించింది. ఊరు నుంచి వాడ నుంచి గల్లీ నుంచి జిల్లా నుంచి ఢిల్లీ వరకు ఐక్యంగా వినిపించిన తెలంగాణ వాదం, పోరాటాల ఫలితంగా రాష్ట్ర సాధన సాధ్యమయ్యింది. రాష్ట్రం ఆవిర్భ వించింది.

17సంవత్స రాల పాటు జరిగిన పోరాటం లో ప్రభుత్వ అణిచివేత చర్యల కు కొందరు బలి కాగ, చాలా మంది ఆత్మ బలిధానాలు, చేసుకున్నారు. బల వన్మరణ లకు పాల్పడ్డారు, మొత్తంగా 1200 మంది వరకు ప్రాణాలను అర్పించారు. కొంత మంది సంవత్స రాల తరబడి ఉద్యోగాల నుంచి తొలగించబడి సస్పెన్షన్ లకు గురయ్యారు. అక్రమ బదిలీలు చేయబడ్డారు.

అవమానాలు, ఎదురకున్నారు. ఆర్థికంగా నష్ట పోయారు. నౌకర్లు వదిలి పెట్టారు. వీటి తో పాటు కెసిఆర్ రాజకీయ ఎత్తు గడలు, జె ఏ సి ఐక్య పోరాటాలు ఇవన్నీ తెలంగాణ ఏర్పాటు కు ధోహధ పడ్డవే.

అయితే మొదటి నుంచి చాలా మంది అటు టి ఆర్ ఎస్ కార్య కర్తలు కానీ స్వచ్ఛందంగా ఉద్యమ వేదిక ల ద్వారా నిజాయితీ గా ఉద్యమం లో అన్ని సందర్భాలలో పనిచేస్తూ వచ్చారు. టి ఆర్ ఎస్ అధికారం లోకి వచ్చాక ఉద్యమ కారులందరిని విస్మరించింది. పైర వి కారులకు, ఉద్యమ సమయం లో వ్యతిరేకంగా పని చేసిన వారికి, సమ్మె లను విచ్చిన్నం చేసి ప్రభుత్వానికి సహకరించి నోళ్లకు అవినీతి లంచ గొం డులకు టి ఆర్ ఎస్ నేతలు పదవులిచ్చి, అవకాశాలు కల్పించినారు.

వాళ్ళకే కాంట్రాక్టులు,దక్కాయి, పార్టీ పదవులు పిరాయింపు దారులకు అమ్ముకున్నారు. ఇతర పార్టీలలో ఉన్న ఉద్యమ వ్యతిరేకులకు టి ఆర్ ఎస్ లో ప్రవేశం పొంది అసలు ఉద్యమం లో పని చేసిన వాళ్ళను బయటికి పంపారు.

చాలాకాలం ఉద్యమ సమయం లో మోప బడ్డ కేసులు కూడ తొల గించ బడ లేదు. సస్పెన్షన్ కాలం లో తిరిగి జీతాలు కూడ ఇప్పించ లేదు.

సామజికంగా పరిశీలిస్తే టి ఆర్ ఎస్ లో ప్రధాన పదవులలో అగ్ర వర్ణాలకే ప్రాధాన్యత నిచ్చారు.

ఇప్పుడు కాంగ్రేస్ ప్రభుత్వం వచ్చాక తెలంగాణ ఉద్యమకారులకు, ఉద్యమ సమయం లో పాల్గొని నష్ట పోయిన వారిని గుర్తించి మేలు చేసేందుకు ఏర్పాటు చేసిన కమిటీ దృష్టి కి ఉద్యమ కారుల మంటూ సమావేశాలు ఏర్పాటు చేసి వివరాలు ఇస్తున్నారు. ఇందులో పార్టీల మద్య భిన్నబి ప్రయాలు కలుగు తున్నాయి. ప్రాణ త్యాగం చేసిన వారిని గుర్తించి మొదటి క్యాట గిరి గా వారికి మేలు చేయాలి అలాగే ఉద్యోగాలు కోల్పోయి న వాళ్ళ ను సస్పెన్షన్ లు అయిన వారిని అక్రమ కేసులు పెట్టి జైలు లో ఉన్నవారిని, ఆర్థికంగా నష్ట పోయిన ఉద్యమ కారులను గుర్తించాల్సిన అవసరం ఉన్నది. కానీ ఊ పును చూసి ఉరికి వచ్చి ముందు నిలిచి మేమే మొనగాళ్ళం అని చెప్పుకునే వారి పట్ల కమిటీ అప్రమత్తం గా ఉండాలి... ఈ పార్టీకి,కొన్ని ఈ సంస్థకు కొన్ని అని కాకుండ నిజంగా నష్ట పోయిన వాళ్లకు ఏమన్న ప్రయోజనం, సహకారం అందిస్తే సమంజసంగా ఉంటుంది.




## నర్సింగ్ రావు పల్లి లో మాల సంఘం నూతన కమిటీ

- హక్కుల పోరాటానికి శ్రీకారం

**నిజాంసాగర్ జులై 12( ప్రజా తీర్పు)**

కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం నర్సింగ్‌రావుపల్లి గ్రామంలో రాష్ట్ర నాయకుడు అయ్యాల సంతోష్ ఆధ్వర్యంలో మాల కులస్తుల సమావేశం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలో నూతన మాల సంఘం కమిటీని ఏర్పాటు చేశారు.సమావేశంలో మాట్లాడిన అయ్యాల సంతోష్, కుల వర్గీకరణ అనంతరం రోస్టర్ విధానంలో చోటుచేసుకున్న మార్పులపై సభ్యులకు సమగ్ర అవగాహన కల్పించారు.మాల సమాజం హక్కుల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ ఐక్యంగా ఉండాలని, గ్రామ స్థాయి నుంచి బలమైన కమిటీలను ఏర్పాటు చేసుకుని సంఘటితంగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రభుత్వాల దృష్టికి తమ సమస్యలు, డిమాండ్లను తీసుకెళ్లేందుకు సమిష్టి పోరాటం అవసరమని, భవిష్యత్ తరాలకు న్యాయం జరిగేలా ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమానికి సహకరించిన మాల కులస్తులందరికీ అయ్యాల సంతోష్ కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం నూతనంగా మాల సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన మస్కురి సామెల్‌ను శాలువాతో ఘనంగా సత్కరించి అభినందించారు.సమావేశంలో గ్రామ పెద్దలు, సంఘం సభ్యులు, యువతతో పాటు పలువురు మాల కులస్తులు పాల్గొన్నారు.



## స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (SIR) కార్యక్రమం గిరినగర్ 283వ డివిజన్‌లో విజయవంతం

**కుత్బుల్లాపూర్, జులై 12 ( ప్రజా తీర్పు )**

నియోజకవర్గం, గిరినగర్: కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని గిరినగర్ 283వ డివిజన్‌లో డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు బి. భాస్కర్ ఆధ్వర్యంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ా×=) కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఓటరు జాబితా సవరణకు గడువు సమీపిస్తున్న నేపథ్యంలో, ప్రజలు తమ ఓటరు వివరాలను పరిశీలించి అవసరమైన సవరణలు చేసుకునేలా ఈ కార్యక్రమం ద్వారా అవగాహన కల్పించారు. పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని తమ ఓటు హక్కుకు సంబంధించిన వివరాలను సరిచేసుకుంటూ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ప్రతి అర్హుడూ తన ఓటు హక్కును వినియోగించుకునేలా ఓటరు జాబితాలో పేరు, చిరునామా తదితర వివరాలను తప్పకుండా పరిశీలించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బి. భాస్కర్, కుమార్, శివకుమార్, నయీమ్, అనిల్, శ్యామ్తో పాటు ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

- ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు చెవులమద్ది రమేష్

**( కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల్ రూరల్) జూలై12**



జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండల కేంద్రంలో ప్రతి ఆదివారం నిర్వహించే డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నామస్మరణ కార్యక్రమాన్ని ఈ ఆదివారం ఘనంగా నిర్వహించారు. సామాజిక సేవా కార్యకర్తలు గంగాధర మధుసూదన్, సాతల్ల లక్ష్మణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు చెవులమద్ది రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చూపిన సమానత్వం, సామాజిక న్యాయం, విద్య, స్వాభిమానం అనే ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు.ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న అంబేద్కర్ నామస్మరణ కార్యక్రమం ద్వారా ప్రజల్లో చైతన్యం నింపుతున్న నిర్వాహకులను ఆయన అభినందించారు.ఈ కార్యక్రమం లో చెవుల మద్ది మల్లేష్,నక్క విజయ్, పడాల తిరుపతి,సిరికొండ రవి,జేరిపోతుల రాజేందర్, కలకోట,రాజేశం,చెవులమద్ది రాజ్ కుమార్,జేరిపోతుల ప్రణయ్, తదితరులు అంబేద్కర్ వాదులు పాల్గొన్నారు.



## మంచిర్యాల: మున్సిపల్ కార్పొరేషన్ 29వ,డివిజన్ ఇందిరమ్మ ఇంటి గ్రుహప్రవేశంలో పాల్గొన్న మేయర్ దర్ని మదూకర్

**(అరికిల్ల జయకుమార్, ప్రజా తీర్పు, మంచిర్యాల మండల్) జూలై 12**

మంచిర్యాల శాసన సభ్యులు శ్రీ కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్లుపథకం ద్వారా మంచిర్యాల నియోజక వర్గం,మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 29 వ డివిజన్ లో లబ్ధిదారులు నీలి పద్మ రాజ్ కుమార్ గార్లు పూర్తి చేసుకున్న ఇందిరమ్మ ఇళ్ళు గృహ ప్రవేశానికి మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దర్ని మధుకర్ నూతన గృహన్ని ప్రారంభించారు. లబ్ధి దారులకు మేయర్ ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియచేశారు. ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశానికి విచ్చేసిన మేయర్ ను మరియు స్థానిక కార్పొరేటర్ ను లబ్ధిదారులు మర్యాదపూర్వకంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మేయర్ తో పాటు స్థానిక కార్పొరేటర్ శ్రీ బండారి సుధాకర్ నాయకురాలు,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కరపత్రములు విడుదల

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) జూలై 11**

2028 తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ఎస్సీ నియోజకవర్గం ఈసారి మాదిగలకు అవకాశం ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షులు రామగిరి మహేష్,అన్ని రాజకీయ పార్టీలను కోరారు. స్వాతంత్ర్యం వచ్చిన నాటి అసిఫాబాద్ నియోజకవర్గం నుంచి నేటి బెల్లంపల్లి నియోజకవర్గం వరకు మాదిగల ఓటు శాతం గణనీయంగా ఉన్నప్పటికీ, ఇప్పటివరకు ఒక్క మాదిగ నాయకుడికి కూడా ఎమ్మెల్యేగా ప్రజలకు సేవ చేసే అవకాశం లభించలేదు. ఇది కేవలం మాదిగ సమాజానికే కాదు, ప్రజాస్వామ్యానికే ఒక ప్రశ్న.మా కుల వృత్తులైన చెప్పులు కుట్టడం, డప్పుల దరువు వంటి సంప్రదాయ సేవలతో తరతరాలుగా సమాజానికి సేవ చేశాము. ప్రతి శుభకార్యంలోనూ, ప్రతి అశుభకార్యంలోనూ కుల, మత భేదాలు లేకుండా అందరి పక్షాన నిలబడ్డాము. కానీ రాజకీయ అవకాశాలు వచ్చినప్పుడు మాత్రం మమ్మల్ని వెనక్కి నెట్టడం ఎంతవరకు న్యాయం? ఇది పూర్తిగా సామాజిక న్యాయానికి విరుద్ధం.

### తెలంగాణలో ఉన్న ప్రతి రాజకీయ పార్టీకి విజ్ఞప్తి

కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీతో పాటు అన్ని రాజకీయ పార్టీలు ఈసారి బెల్లంపల్లి నియోజకవర్గం నుండి మాదిగ సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థికే అవకాశం కల్పించాలని ఎమ్మార్పీఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నాము.మాదిగలకు ఓటు శాతం ఎక్కువ కానీ ప్రాతినిధ్యం మాత్రం శూన్యం ఎందుకు. ఎందుకంటే మాకు



ఆర్థిక బలం లేదు, రాజకీయ బలం లేదు, కాబట్టి ఈసారి మాదిగలకు అవకాశం ఇచ్చి సామాజిక న్యాయాన్ని కాపాడవలసిన బాధ్యత ప్రతి పార్టీలపై ఉంది.

### సామాజిక న్యాయాన్ని మాటలతో కాకుండా ఆచరణలో చూపండి

బెల్లంపల్లి నియోజకవర్గంలో అగ్రవర్ణాల ప్రజలకు బీసీలు, మైనారిటీలు, ఎస్సీలు, గిరిజనులు, క్రైస్తవులు, అలాగే మా ఆత్మీయ సోదరులు మాల, నేతకాని తదితర అన్ని వర్గాల ప్రజలు ఉన్నారు. మీలో మేధావులు ఉన్నారు, విద్యావంతులు ఉన్నారు, వ్యాపారులు ఉన్నారు. మీరందరూ ఒకసారి ఆలోచన చేయండి. ఈ ఒక్కసారి మీరు మా మాదిగా అభ్యర్థికి అవకాశం ఇచ్చి, మీ అమూల్యమైన ఓటుతో మా మాదిగ అభ్యర్థిని గెలిపించండి.మీ ఓటుతో వ్యక్తి మాత్రమే గెలవడు...ఒక వర్గానికి ఆత్మగౌరవాన్ని ఇస్తుంది. ఒక సమాజానికి రాజకీయ గుర్తింపును తీసుకొస్తుంది. మాదిగకు అవకాశం ఇవ్వండి... సామాజిక న్యాయాన్ని గెలిపించండి. ఈ కార్యక్రమంలో పులియాల రవికుమార్ రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ, పట్టణ అధ్యక్షులు మహేష్, గౌరవ అధ్యక్షులు గద్దల ధర్మేందర్, రత్నం ఐలయ్య, చంద్రశేఖర్, శంకర్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు

# ఎస్. జానకి మృతి తీరని లోటు...

- కళాశ్రీ అధినేత గుండేటి రాజు

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) జులై 12.**



దక్షిణ భారతీయ సంగీత గాయకురాలు, ప్రముఖ సినీ గాయనీ మణి ఎస్. జానకి మృతి సంగీత ప్రపంచానికి తిరనిలోటు అని కళాశ్రీ ఈశ్వరమ్మ సాహిత్య పీఠం జగిత్యాల అధినేత గుండేటి రాజు పేర్కొన్నారు. ఆదివారం ఎస్. జానకి మృతికి నివాళులర్పించారు. దాదాపు 45 వేల పాటలను పాడి శ్రోతల ను అలరించిన మహా గాయనీ అని కళాకారులు కొనియాడారు. రుద్రమ సాహితీ స్రవంతి అధ్యక్షురాలు చిందం సునీత, శ్రీపదాలు అనుశ్రీ, కళాశ్రీ అడ్మిన్స్ కవయిత్రులు అయిత అనిత, మద్దెల సరోజన, లక్కరాజు శ్రీలక్ష్మి, కటుకం కవిత, ములస్థం లావణ్య, ఓదెల గంగాధర్, మాడిశెట్టి శ్రీనివాస్, డా. శ్యామ్ సుందర్ సంతాపం వ్యక్తం చేశారు.



# నాగులమ్మ గుడి సమీపంలో చెలరేగిన మంటలు

- పొగతో నిండిపోయిన ప్రాంతం, మంటలార్పుతున్న ఫైర్ సిబ్బంది

**హుస్నాబాద్ జులై 1 2 ప్రజాతీర్పు**

హుస్నాబాద్ పట్టణంలో ఆదివారం రాత్రి చెలరేగిన మంటలు దావానంలా వ్యాపించి అంటుకోవడంతో ఆ ప్రాంతమంతా పొగతో నిండిపోయింది. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది హుటాహుటిన ఆ ప్రదేశానికి చేరుకొని మంటలను అదుపు చేయడానికి ప్రయత్నం చేస్తున్నది. కాగా ఒక్కసారి చెలరేగిన మంటలు ప్రాంతంలో వ్యాపించడంతో జనాలు తండోపతండాలుగా వచ్చి చూస్తున్నారు. కానీ ఈ ప్రమాదానికి కారణాలు తెలియ రాలేదు. ఎవరైనా అంటించారా? ఆకతాయిల పనా? లేక ప్రమాదవశాత్తు జరిగిందా అనేది తెలియాల్సి ఉంది.



# శ్రీ సాయి ఇండస్ట్రీస్‌ను ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**(నారుకట్ల మధు ప్రజాతీర్పు రాజన్న సిరిసిల్ల జిల్లా) జులై 12**

వేములవాడ అర్బన్ మండలం సంకెపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ సాయి ఇండస్ట్రీస్ ను రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదివారం ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇండస్ట్రీస్ ప్రాంగణంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆది శ్రీనివాస్ రిబ్బన్ కట్ చేసి సంస్థను ప్రారంభించారు. అనంతరం పరిశ్రమలోని వివిధ విభాగాలను పరిశీలించి నిర్వాహకులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో కొత్త పరిశ్రమల స్థాపన వల్ల స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అన్నారు. పారిశ్రామిక రంగ అభివృద్ధితో పాటు ప్రాంత ఆర్థిక ప్రగతికి కూడా ఇటువంటి పరిశ్రమలు దోహదపడతాయని పేర్కొన్నారు. ప్రభుత్వం పారిశ్రామిక వేత్తలకు అవసరమైన ప్రోత్సాహకాలు అందిస్తూ పరిశ్రమల అభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు.



# ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశానికి హాజరైన ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి గారు

**(అనంతుల శ్రీనివాస్ గౌడ్, ప్రజా తీర్పు సూర్యాపేట జిల్లా ప్రతినిధి) జూలై 12**

చివ్వేంల మండలంలోని ఐలాపురం గ్రామంలో కోట సుప్రజ కిరణ్ గార్ల నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి గారు, చివ్వేంల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధారవత్ వీరన్న నాయక్ గారు ఈ సందర్భంగా సర్వోత్తమ్ రెడ్డి గారు మాట్లాడుతూ గత 10 సంవత్సరాల కాలంలో ఇల్లు లేని నిరుపేదలు తీవ్ర ఇబ్బందులు గురైయ్యారని కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో, ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి గారు, జిల్లా మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి గారి నాయకత్వంలో సూర్యాపేట నియోజకవర్గంలో ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయించి సొంతింటి కల సహకారం చేస్తున్నారని తెలిపారు. ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ఎంతో మందికి ఆశ్రయం కల్పిస్తోందని తెలిపారు. నూతన గృహంలో కుటుంబ సభ్యులు సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ జెడ్పీటీసీ చింతమళ్ల రమేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సామ బాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ బోడపట్ల సునీత శ్రీను, మాజీ సర్పంచ్ బోయిల్లా వెంకటరమణ, గ్రామ శాఖ అధ్యక్షులు దేశబోయిన రమేష్, కార్యదర్శి శ్రీకాంత్, మత్స్య సహకార సంఘం అధ్యక్షులు చింతకాయల సైదులు,మాజీ ఉప సర్పంచ్ వెంకన్న, వార్డు మెంబర్లు సైదులు,వెంకటరమణ గ్రామ పెద్దలు నక్క పెద్ద వెంకన్న,నాగరాజు, సైదులు, దేవేందర్,గోవర్ధన్, నాగరాజు, అంజయ్య, మదన్, మున్సిపల్ కౌన్సిలర్లు కొండపల్లి దిలీప్ రెడ్డి, చిలుముల సునీల్ రెడ్డి, సంద్రపాటి విజయ్ కుమార్, జిల్లా కాంగ్రెస్ మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ రహీం, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ఎలిమినేటి అభినయ్ నాయుడు,శ్రీ దండు మైసమ్మ తల్లి దేవస్థానం చైర్మన్ తంగేళ్ళ కరుణాకర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు నాగేల్లి అరుణ్ కుమార్, నాగు నాయక్, పడిదల రవి, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో అలజడి పిఆర్పి పెండింగ్ తో ఉత్పత్తి కుదింపు అధికారుల ఆందోళన 14 వ రోజు

- చరిత్రలో తొలిసారి అధికారుల రిలే దీక్ష టి.యుసి ఐ .బిఆర్ఎస్ మద్దతు ఆగస్టు 8న కార్మికుల సమ్మె హెచ్చరిక
- ఇల్లందు సింగరేణి ప్రత్యేక కథనం

**(పొనకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు) జులై12**

తెలంగాణ రాష్ట్రానికి వెన్నెముక లాంటి సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ లో ఇప్పుడు అలజడి నెలకొంది. రెండు ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న పెర్ఫార్మెన్స్ రిలేటెడ్ పే మరియు పే రివిజన్ కమిటీ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సింగరేణి అధికారుల సంఘం చేపట్టిన రిలే దీక్ష నేటికి 14 రోజుకు చేరుకుంది. సింగరేణి చరిత్రలో ఇది తొలిసారి. గతంలో ఎప్పుడూ కార్మికులు మాత్రమే సమ్మెలు చేసేవారు. కానీ ఇప్పుడు అధికారులే రోడ్డు ఎక్కి ఆందోళన చేయాల్సిన పరిస్థితి వచ్చింది. దీంతో సింగరేణి యాజమాన్యంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం కూడా ఉక్కిరిబిక్కిరి అవుతోంది. దీక్షకు టియుసిఐ సంపూర్ణ మద్దతు.జులై 11వ తేదీన ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా టియుసి జిల్లా నాయకులు దీక్ష శిబిరానికి వచ్చి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. టియుసిఐ. నాయకులు షేక్ యాకూబ్, షావలి సింగరేణి పాయం వెంకన్న, ప్రధాన కార్యదర్శి బానోత్ రాంసింగ్ తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు. అధికారుల డిమాండ్లు పూర్తిగా న్యాయమైనవని వారు పేర్కొన్నారు. కోల్ ఇండియా తరహాలో వేతనాలు ఇవ్వాలని, పెండింగ్ లో ఉన్న పిఆర్పిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క వెంటనే అధికారుల సంఘంతో చర్చలు జరిపి సమస్య పరిష్కరించాలని కోరారు. లేకుంటే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.బిఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రి హరీష్ రావు మద్దతుఈ దీక్షకు బిఆర్ఎస్ పార్టీ కూడా మద్దతు తెలిపింది. జులై 1వ తేదీన బిఆర్ఎస్ ఎమ్మెల్సి మరియు మాజీ ఆర్థిక మంత్రి టి హరీష్ రావు జనరల్ మేనేజర్ ఆఫీస్ వద్ద జరుగుతున్న దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత సింగరేణి పట్ల నిర్లక్ష్యం పెరిగిందని ఆరోపించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ప్రతి సంవత్సరం పిఆర్పి ఇచ్చేవారని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దాన్ని ఆపేసిందని విమర్శించారు. సింగరేణిలో 2500 మంది అధికారులు దీక్ష చేస్తున్నారని, వారి డిమాండ్లు న్యాయమైనవని చెప్పారు. కోల్ ఇండియాలో ఉన్నట్లే సింగరేణిలో కూడా పిఆర్పి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించకుంటే బిఆర్ఎస్ పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తుందని హెచ్చరించారు.



## ఉత్పత్తిపై తీవ్ర ప్రభావం

అధికారుల దీక్ష వల్ల సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి గణనీయంగా తగ్గిందని సమాచారం. అధికారులు ఫీల్డ్ లోకి వెళ్లకపోవడంతో గనుల్లో పనులు సరిగా జరగడం లేదు. దీని వల్ల రోజువారీ బొగ్గు ఉత్పత్తి లక్షల టన్నుల మేరకు పడిపోయింది.ఇది నేరుగా విద్యుత్ రంగంపై ప్రభావం చూపుతోంది. సింగరేణి నుండి థర్మల్ పవర్ ప్లాంట్లకు బొగ్గు సప్లై తగ్గడంతో విద్యుత్ ఉత్పత్తికి ఇబ్బందులు వస్తున్నాయి. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో విద్యుత్ కోతలు వచ్చే అవకాశం ఉందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు వర్షాకాలం కావడంతో విద్యుత్ డిమాండ్ పెరుగుతోంది. మరోవైపు బొగ్గు సప్లై తగ్గడం వల్ల డిస్కంలు ఇబ్బంది పడుతున్నాయి.కార్మిక సంఘాల సమ్మె నోటీసుఅధికారుల దీక్షతో పాటు కార్మిక సంఘాలు కూడా సమ్మెకు సిద్ధమవుతున్నాయి. సుమారు 16000 మంది సభ్యులు ఉన్న సింగరేణి కార్మిక సంఘం ఆగస్టు 8వ తేదీ నుండి నిరవధిక సమ్మె చేస్తామని నోటీసు ఇచ్చింది.వారి ప్రధాన డిమాండ్లు: సంవత్సరాలుగా ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలి.కంపెనీ లాభాల్లో 40 శాతం బోనస్ ఇవ్వాలి.టిజిజెన్ కో మరియు టిజిట్రాన్స్ కో నుండి సింగరేణికి రావాల్సిన 56 వేల కోట్ల బకాయిలను వెంటనే చెల్లించాలి.కాంట్రాక్ట్ కార్మికులను క్రమబద్ధీకరించాలి. కార్మికులు మరియు అధికారులు ఇద్దరూ ఒకే సమయంలో ఆందోళనకు దిగితే సింగరేణి పూర్తిగా స్తంభించిపోయే ప్రమాదం ఉంది. అప్పుడు రాష్ట్రంలో బొగ్గు కొరత తీవ్రంగా ఏర్పడుతుంది.ప్రభుత్వంపై ఒత్తిడిఈ పరిణామాలతో రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెరుగుతోంది. అధికారులు మరియు కార్మికులు ఇద్దరి డిమాండ్లను పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. సింగరేణి అనేది కేవలం ఒక కంపెనీ కాదు. లక్షల కుటుంబాల జీవనాధారం. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తోంది. అందుకే ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని చర్చల ద్వారా సమస్య పరిష్కరించాలని అన్ని వర్గాలు కోరుతున్నాయి.డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క ఈ విషయంలో త్వరగా నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ వస్తోంది. అధికారులతో, కార్మిక సంఘాలతో విడివిడిగా చర్చలు జరిపి పరిష్కార మార్గం కనుగొనాలని సూచనలు వస్తున్నాయి.అధికారుల ఆవేదన దీక్ష చేస్తున్న అధికారులు మాట్లాడుతూ మేము కంపెనీ కోసం 24 గంటలు కష్టపడుతున్నామని చెప్పారు. కానీ మా హక్కుల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. కోల్ ఇండియాలో ఉన్న సౌకర్యాలు సింగరేణిలో ఎందుకు లేవని ప్రశ్నించారు. పిఆర్పి అనేది వారి కష్టానికి గుర్తింపు అని, దాన్ని ఆపడం అన్యాయమని అన్నారు. మేము సమ్మె చేయాలని అనుకోవడం లేదు. కానీ ప్రభుత్వం మమ్మల్ని ఈ పరిస్థితికి నెట్టిందని ఆవేదనతో చెప్పారు. మా డిమాండ్లు నెరవేరే వరకు దీక్ష కొన సాగిస్తామని స్పష్టం చేశారు.రాబోయే రోజుల్లో ఏమి జరుగుతుందిఇప్పుడు అందరి దృష్టి ప్రభుత్వ చర్యలపై ఉంది. ఆగస్టు 8న కార్మికులు సమ్మెకు వెళితే పరిస్థితి మరింత సంక్లిష్టంగా మారుతుంది. ప్రభుత్వం వెంటనే స్పందించి చర్చలు జరిపితే సమస్య పరిష్కారం అవుతుంది. లేకుంటే సింగరేణి ఉత్పత్తి పూర్తిగా ఆగిపోయి రాష్ట్రంలో విద్యుత్ సంక్షోభం వచ్చే అవకాశం ఉంది.సింగరేణి యాజమాన్యం కూడా ప్రభుత్వంతో మాట్లాడి మధ్యవర్తిత్వం చేయాలని ఉద్యోగులు కోరుతున్నారు. ఇరుపక్షాలు రాజీకివస్తేనే కంపెనీగాడిలో పడుతుంది. సింగరేణిలో నెలకొన్న ఈ సంక్షోభం రాష్ట్రానికి మంచిది కాదు. అధికారులు, కార్మికులు, ప్రభుత్వం అందరూ కూర్చుని చర్చించి పరిష్కారం కనుగొనాల్సిన అవసరం ఉంది. ఉద్యోగుల హక్కులను కాపాడుతూనే కంపెనీ ఉత్పత్తిని కొనసాగించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. లేకుంటే దీని ప్రభావం నేరుగా సామాన్య ప్రజలపై పడుతుంది. సమస్యలను వెంటనే పరిష్కరించాలని సింగరేణి అధికారులు కోరుతున్నారు



# జీవన జ్యోతి గ్రామైఖ్య సంఘం భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

**నర్సంపేట జూలై 12 ప్రజా తీర్పు**

పాత మగ్దుంపురం గ్రామంలో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న జీవన జ్యోతి గ్రామైఖ్య సంఘం భవనానికి నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మహిళల ఆర్థిక సాధికారతే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. గతంలో మహిళా సంఘాల ద్వారా వేలాది కుటుంబాలు స్వయం ఉపాధి దిశగా అడుగులు వేసాయని గుర్తు చేశారు. అదే సంకల్పంతో ప్రస్తుతం మహిళలకు వడ్డీ లేని బ్యాంకు లింకేజీ రుణాలు అందిస్తూ, స్వయం ఉపాధి అవకాశాలను మరింత విస్తరిస్తున్నామని తెలిపారు. మహిళా సంఘాలు చిన్న పొదుపులతో ప్రారంభమై నేడు కుటుంబాల ఆర్థిక స్థితిని బలోపేతం చేసే శక్తిగా ఎదిగాయని పేర్కొన్నారు. మహిళలు రుణాలను సద్వినియోగం చేసుకుని చిన్న వ్యాపారాలు, పాడి పరిశ్రమ, కుట్టు కేంద్రాలు, ఇతర ఉపాధి కార్యక్రమాలు చేపట్టి ఆర్థికంగా స్వావలంబన సాధించాలని పిలుపునిచ్చారు. గ్రామైఖ్య సంఘాలకు సొంత భవనాలు ఏర్పడటం వల్ల సమావేశాలు, శిక్షణా కార్యక్రమాలు, బ్యాంకు లావాదేవీలు మరియు సంఘ కార్యకలాపాలు మరింత సమర్థవంతంగా నిర్వహించుకునే అవకాశం కలుగుతుందని అన్నారు. మహిళల అభివృద్ధికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ప్రతి గ్రామంలో ఇది మహిళా సంఘాలను మరింత బలోపేతం చేసేందుకు కృషి కొనసాగుతుందని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళా సంఘాల సభ్యులు గ్రామ పెద్దలు యువత మరియు భారీ సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు



# ఇందిరమ్మ రాజ్యంలో ఇంటింటా సౌభాగ్యం - మహిళల ఆర్థిక సాధికారతే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**నర్సంపేట జూలై 12 ప్రజా తీర్పు**

నర్సంపేట మండలం లిలక్నేపల్లి గ్రామంలో రూ. 10 లక్షల వ్యయంతో నూతన మహిళా సంఘం భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ఈ సందర్భంగా మహిళలను ఉద్దేశించి మాట్లాడారు. ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ, "మహిళలు ఆర్థికంగా బలపడితేనే కుటుంబం బలపడుతుంది, గ్రామం అభివృద్ధి చెందుతుంది. ప్రతి మహిళ స్వయం ఉపాధి వైపు అడుగులు వేయాలి. ఇంటి ఆవరణలోనే కూరగాయలు పండించుకోవాలి. పాడి పరిశ్రమను ప్రోత్సహిస్తూ గేదెలను పెంచుకుని పాలు, పెరుగు ఉత్పత్తి చేసుకోవాలి. కోళ్ల పెంపకం ద్వారా గుడ్ల ఉత్పత్తిని పెంచి అదనపు ఆదాయం పొందాలి. ప్రభుత్వం అందిస్తున్న ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని మహిళలు ఆర్థికంగా ఎదగాలి. మహిళా సంఘాలు మరింత బలోపేతం కావడానికే ఈ భవనాల నిర్మాణం చేపడుతున్నాం. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల అభివృద్ధి, ఆర్థిక స్వావలంబన కోసం నిరంతరం కృషి చేస్తోంది" అని అన్నారు. అనంతరం మహిళా సంఘాల ప్రతినిధులతో పాటు గ్రామ ప్రజల సమస్యలను తెలుసుకుని, గ్రామాభివృద్ధికి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామ పెద్దలు, యువత మరియు భారీ సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు. మహిళలు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కామ్రేడ్ కాంపల్లి లక్ష్మయ్య కు ఘన నివాళులు

- అర్పించిన యంసిపిఐ(యు) పార్టీ రాష్ట్ర కమిటీ బృందం
- లక్ష్మయ్య వారి కుటుంబ సభ్యుల సేవలు మరువలేనివి
- యంసిపిఐ(యు) పార్టీ రాష్ట్రకార్యదర్శి కామ్రేడ్ గాదగోని రవి
- పార్టీ మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ సబ్బని కృష్ణ

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) జులై 12**



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని శంశీర్నగర్లో ఇటీవల అనారోగ్య కారణాల వల్ల మృతి చెందిన యంసిపిఐ(యు) పార్టీ జిల్లా నాయకులు కామ్రేడ్ లక్ష్మయ్య నివాసానికి యంసిపిఐ(యు) పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాదెగోని రవి,పార్టీ మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ సబ్బని కృష్ణ మరియు పార్టీ రాష్ట్రకమిటి సభ్యుల బృందం వెళ్ళి లక్ష్మయ్య గారి మృతికి ప్రగాఢ సంతాపాన్ని,కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేస్తూ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించినారు.అనంతరం వారు మాట్లాడుతూ 2006 సంవత్సరంలో ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలో పార్టీ ప్రారంభమైన నాటి నుండి కామ్రేడ్ లక్ష్మయ్య, ఆయన భార్య కాంపల్లి రాధా కామ్రేడ్ సబ్బని కృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ప్రజా ఉద్యమ పోరాటాలలో చురుగ్గా పాల్గొనడమే కాకుండా, జిల్లా ఉద్యమ నిర్మాణ పోరాటంలో కూడా తమదైన పాత్ర పోషించారని, పోలీస్ అక్రమ కేసులను, నిర్బంధాలను కూడా ఎదుర్కొన్నారని, ప్రభుత్వ ఉద్యోగిగా రిటర్మెంట్ అయినా లక్ష్మయ్య, ఎం సిపిఐ పార్టీలో చేరడమే కాకుండా, తన భార్యను కూడా పార్టీలోకి ఆహ్వానించారని, ఎం సిపిఐయు పార్టీ జిల్లా నాయకులుగా తానుంటూ, తన భార్య కాంపల్లి రాదను అఖిల భారత ప్రజాతంత్ర మహిళ సమాఖ్య ఉమ్మడి జిల్లా అధ్యక్షురాలుగా,రాష్ట్ర కమిటీ సభ్యురాలుగా పార్టీ ఎన్నుకున్నప్పటికీ స్వాగతించారే తప్ప ఏనాడు వ్యతిరేకించలేదని, పార్టీ సిద్ధాంతానికి, క్రమశిక్షణకు కట్టుబడి ఉన్నారని,ఎనాడు పార్టీని వీడలేదని, తుది శ్వాస వరకు కూడా పార్టీలోనే కొనసాగారని, వీరి మరియు వీరి కుటుంబ సభ్యుల సేవ పార్టీ ఎప్పటికీ మర్చిపోదని, లక్ష్మయ్య గారి మరణం పార్టీకి తీరనిలోటని ఇది ఎవరు పూడ్చలేరని, లక్ష్మయ్య ఆశయ స్ఫూర్తితో ఉద్యమించాలని, జిల్లాలో పార్టీని బలోపేతం చేయాలని, వారి ఆశయాలు నెరవేర్చడమే వారికి మనమిచ్చే నిజమైన నివాళులు అవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మంచిర్యాల జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్, ఆల్ ఇండియా కిషన్ ఫెడరేషన్ కేంద్ర నాయకులు వల్లపు ఉపేందర్ రెడ్డి, ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కన్నం వెంకన్న,ఆలిండియా ఫెడరేషన్ ఆఫ్ డెమొక్రటిక్ ఉమెన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు పుష్ప,రాగసుధ, రాష్ట్ర నాయకురాలు కుంభం సుకన్య, తాండ్ర కళావతి, బెల్లంపల్లి పట్టణ పార్టీ కార్యదర్శి ఆరేపల్లి రమేష్, నాయకులు మరియు వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రాంపల్లి సర్వే నం.226లో డంపింగ్ యార్డ్ వద్దు కులవృత్తుల జీవనాధార భూములను కాపాడాలి

– ఎంపీ ఈటల రాజేందర్

**(వినోద్,ప్రజా తీర్పు, కీసర, మేడ్చల్ జిల్లా) జులై 12**



మేడ్చల్ జిల్లా, కీసర మండలం రాంపల్లి గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 226లో కుమ్మరి, వడ్డరి, ఎరుకల వంటి సంప్రదాయ కులవృత్తులపై ఆధారపడి జీవించే కుటుంబాల కోసం గతంలో ప్రభుత్వం కేటాయించిన సుమారు 8 ఎకరాల భూమిలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనను వెంటనే ఉపసంహ రించుకోవాలని ఆదివారం మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిర్ణయం వెనక్కి తీసుకోకపోతే తానే స్వయంగా రాంపల్లికి వచ్చి ధర్నాలో పాల్గొని ఉద్యమానికి నాయకత్వం వహిస్తానని హెచ్చరించారు. రాంపల్లి సర్వే నం.226లోని సుమారు 8 ఎకరాల భూమిని గతంలో కుమ్మరి, వడ్డరి, ఎరుకల వంటి కులవృత్తుల జీవనోపాధి కోసం ప్రభుత్వం కేటాయించిందని ఆయా సంఘాల ప్రతినిధులు తెలిపారు. అయితే ప్రస్తుతం అదే స్థలంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోందన్న సమాచారంతో గ్రామస్థులు, కులవృత్తి సంఘాల ప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఘనపురం శ్యామసుందర్ శర్మ ఆధ్వర్యంలో కుమ్మరి, వడ్డరి, ఎరుకల కులవృత్తి సంఘాల ప్రతినిధులు మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. తమ జీవనాధారంతో ముడిపడి ఉన్న భూములను రక్షించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ అక్కడ డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయకుండా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ, అనేక సంవత్సరాలుగా సంప్రదాయ కులవృత్తులపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాల జీవనాధారం ఈ భూములతో ముడిపడి ఉందని పేర్కొన్నారు. అలాంటి భూములను ఇతర అవసరాలకు వినియోగించడం వల్ల ఆయా కుటుంబాల ఉపాధి, భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉందన్నారు. అభివృద్ధి చెందుతున్న నివాస కాలనీల మధ్య డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడం ప్రజారోగ్యానికి, పర్యావరణానికి తీవ్ర హాని కలిగించే అవకాశం ఉందని పేర్కొన్నారు. డంపింగ్ యార్డుల వల్ల దుర్వాసన, గాలి కాలుష్యం, భూగర్భ జలాల కలుషితం, దోమలు, ఈగల బెడద వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉందని, ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా ఇలాంటి నిర్ణయాలు తీసుకోవడం సరికాదన్నారు.

### కీసర ఆర్డీఓతో ఫోన్‌లో మాట్లాడిన ఎంపీ

వినతిపత్రం స్వీకరించిన అనంతరం ఈటల రాజేందర్ కీసర రెవెన్యూ డివిజనల్ అధికారితో ఫోన్‌లో మాట్లాడి, రాంపల్లి సర్వే నం.226లో కుమ్మరి, వడ్డరి, ఎరుకల కులవృత్తుల జీవనాధారానికి సంబంధించిన భూముల విషయంలో ఎలాంటి తొందరపాటు చర్యలు తీసుకోవద్దని స్పష్టం చేశారు. ప్రభుత్వం కులవృత్తిదారుల ప్రయోజనాలను పరిరక్షించాలని, వారి జీవనాధారానికి కేటాయించిన భూముల జోలికి వెళ్లవద్దని కోరారు. డంపింగ్ యార్డ్ ఏర్పాటు ప్రతిపాదనను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

### నిర్ణయం వెనక్కి తీసుకోకపోతే రాంపల్లిలో ధర్నా

ప్రభుత్వం ప్రజల అభ్యంతరాలను పట్టించుకోకుండా రాంపల్లి సర్వే నం.226లో డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు ముందుకు వెళితే తాను స్వయంగా రాంపల్లికి వచ్చి స్థానిక ప్రజలు, కులవృత్తి సంఘాల ప్రతినిధులతో కలిసి ధర్నాలో పాల్గొంటానని ఈటల రాజేందర్ హెచ్చరించారు. అవసరమైతే ప్రజా ఉద్యమానికి తానే నాయకత్వం వహిస్తానని స్పష్టం చేశారు. కులవృత్తిదారుల జీవనాధారాన్ని దెబ్బతీసే ఎలాంటి చర్యలనూ సహించేది లేదని, ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని పేర్కొన్నారు.

### మూడు సంఘాల కమ్యూనిటీ హాళ్లకు రూ.30 లక్షలు

కుమ్మరి, వడ్డరి, ఎరుకల సంఘాలకు ప్రత్యేక కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం కోసం తన ఎంపీ నిధుల నుంచి మొత్తం రూ.30 లక్షలు మంజూరు చేసినట్లు ఈటల రాజేందర్ తెలిపారు. ఒక్కో సంఘానికి రూ.10 లక్షల చొప్పున నిధులు కేటాయించినట్లు పేర్కొన్నారు. ఈ నిధులతో ఆయా సంఘాలకు అవసరమైన కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు బుద్ధి శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు ఘనపురం శ్యామసుందర్ శర్మ, మాజీ మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి, మాజీ జడ్పీటీసీ మునిగంటి సురేష్, నాగారం డివిజన్ అధ్యక్షుడు కొండబోయిన నాగరాజు యాదవ్, సీనియర్ నాయకుడు బొమ్మిడి బుచ్చిరెడ్డి, మాజీ కౌన్సిలర్ బిజ్జా శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శులు మామిడి జంగారెడ్డి, పోతంశెట్టి వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు రామారం గిరి గౌడ్, భరత్ ముదిరాజ్, మల్యాల మధు గౌడ్, కుమ్మరి, వడ్డరి, ఎరుకల సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# వేములవాడ రాజన్న ఆలయం నుంచి బదిలీ ఉద్యోగులకు ఘన వీడ్కోలు

**శేషవస్త్రం, లడ్డు ప్రసాదం అందజేసిన ఈవో రమాదేవి**

**(నారుకట్ల మధు ప్రజాతీర్పు రాజన్న సిరిసిల్ల జిల్లా) వేములవాడ, జూలై 12:**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో గత రెండేళ్లుగా విధులు నిర్వహిస్తున్న బదిలీ ఉద్యోగులకు ఆదివారం ఘనంగా వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నుంచి బదిలీపై వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి వచ్చిన మొత్తం 14 మంది ఉద్యోగులను, దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు ఆలయ కార్యనిర్వహణాధికారి (ఈవో) శ్రీమతి ఎల్. రమాదేవి అధికారికంగా రిలీవ్ చేశారు. ఈ సందర్భంగా శ్రీ భీమేశ్వర సదన్ హాలులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈవో రమాదేవి ఉద్యోగులందరికీ స్వామివారి శేషవస్త్రం, లడ్డు ప్రసాదం అందజేసి సత్కరించారు. అనంతరం మాట్లాడుతూ, వేములవాడ దేవస్థానంలో గత రెండేళ్లుగా ఉద్యోగులు అంకితభావంతో అందించిన సేవలను కొనియాడారు. శ్రీ రాజరాజేశ్వర స్వామి, శ్రీ భీమేశ్వర స్వామివారి సేవలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికీ దేవుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఉద్యోగులతో కలిసి పనిచేసిన అనుభవాలను గుర్తుచేసుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు. కార్యక్రమంలో ఆనందంతో పాటు వీడ్కోలు బాధ కూడా కనిపించింది. ఈ కార్యక్రమంలో డీఈవో శ్రీ నవీన్ కుమార్, ఈఈ శ్రీ రాజేష్, ఆలయ అర్చకులు, వేదపండితులు, దేవస్థానం అధికారులు, ఉద్యోగులు పాల్గొని బదిలీ ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలియజేశారు. వేములవాడ దేవస్థానంలో సేవలందించిన ఈ ఉద్యోగులు తమ విధి నిర్వహణలో క్రమశిక్షణ, సేవాభావంతో పనిచేసి దేవస్థానం అభివృద్ధికి విశేషంగా కృషి చేశారని పలువురు అధికారులు అభినందించారు.

# కాంగ్రెస్ ద్రోహాన్ని మరువం.. ఇండియా కూటమిలో చేరం



ఇండియా కూటమిలో విభేదాలు రోజురోజుకూ మరింత తీవ్రమవు తున్నాయి. తాజాగా వీసీకే పార్టీ చీఫ్ తోల్ తిరుమావళవన్ తమిళనాడులో విజయ్ నేతృత్వంలోని అధికార టీవీకే, విపక్ష డీఎంకే పార్టీలను జాతీయ ప్రతిపక్ష కూటమి లోకి తేవడానికి ప్రయత్నిస్తున్నారు. మరో వైపు కాంగ్రెస్‌తో డీఎంకే తెగదెంపులు చేసుకున్న క్రమంలో రెండు పార్టీల మధ్యన సయోధ్య కుదర్చడానికి ప్రయత్నిస్తున్నారు. కేరళ, పశ్చిమ బెంగాల్‌ల మాదిరి రాజీ ఏర్పాటును ఆయన ఈ సందర్భంగా ప్రతిపాదించారు. అక్కడ కూడా రాష్ట్ర స్థాయిలో కూటమి పార్టీలు శత్రువులుగా ఉన్నప్పటికీ కేంద్రం స్థాయిలో ఇండియా కూటమిలో మాత్రం మిత్రపక్షాలుగా ఉంటున్నాయి. అక్కడ మాదిరిగానే తమిళనాడులో కూడా అధికార (టీవీకే, కాంగ్రెస్)–విపక్ష డీఎంకేలు కొనసాగించవచ్చునని సూచించారు. ఈ ప్రతిపాదనకు కాంగ్రెస్ కూడా మద్దతు తెలిపింది. రాష్ట్ర స్థాయి, కేంద్ర స్థాయి రాజకీయాలు వేరువేరని, కేంద్రంలో బీజేపీని ఎదుర్కోవాలంటే కూటమి పటిష్ఠంగా ఉండాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడింది. అయితే ఈ సూచనను డీఎంకే నిర్ద్వందంగా తిరస్కరించింది. ఇటీవల జరిగిన తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ తీవ్ర ద్రోహానికి పాల్పడిందని, దానిని మరువలేమని పేర్కొంటూ, రాష్ట్రంలో మారిన రాజకీయ పరిస్థితుల మధ్య అలాంటి విధానంలో పనిచేయడం సాధ్యం కాదని స్పష్టం చేసింది. దీనిపై డీఎంకే ఎంపీ గణపతి పీ రాజ్‌కుమార్ మాట్లాడుతూ కేవలం ఒకటి రెండు మంత్రి పదవుల కోసం అధికారంలోని టీవీకేతో చేతులు కలపడం ద్వారా తమను కాంగ్రెస్ వెన్నుపోటు పొడిచిందని ఆరోపించారు. తాత్కాలిక ప్రయోజనాల కోసమే ఆ పార్టీ పాకులాడింది తప్ప ఇండియా కూటమి దీర్ఘకాలిక ప్రయోజనాల గురించి ఆలోచించ లేదని, ఇప్పుడు చేసిందంతా చేసి వీసీకేను దూతలా ప్రయోగించి డీఎంకేను దువ్వడానికి ప్రయత్నిస్తున్నదని ఆరోపించారు.

# అంగరంగ వైభవంగా ఆర్యవైశ్య మహాసభ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం

- ఆర్యవైశ్యుల అభివృద్ధికి, సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తాం.
- పట్టణ అధ్యక్షుడు లెంకలపల్లి శరత్ కుమార్.

**జమ్మికుంట, జూలై 12 ప్రజాతీర్పు**



జమ్మికుంట పట్టణ ఆర్యవైశ్య మహాసభ, మహిళా, మరియు యువజన సంఘాల నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం స్థానిక సువర్ణ ఫంక్షన్ హాల్ నందు అంగరంగ వైభవంగా జరిగింది. నూతన కార్యవర్గ సభ్యులు, నాయకులు జమ్మికుంట పుర వీధుల్లో భారీ బైక్ ర్యాలీ నిర్వహించి, ఘనంగా వేదిక వద్దకు చేరుకుని ప్రమాణస్వీకారం చేశారు.జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు కన్నా కృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలో నూతన బాధ్యులు ఘనంగా ప్రమాణ స్వీకారం చేశారు. జమ్మికుంట పట్టణ ఆర్యవైశ్య మహాసభ నూతన అధ్యక్షులుగా లెంకలపల్లి శరత్ కుమార్ చేత జిల్లా అధ్యక్షులు కన్నా కృష్ణ ప్రమాణ స్వీకారం చేయించారు. అదేవిధంగా, పట్టణ ఆర్యవైశ్య మహిళా సంఘం అధ్యక్షురాలుగా దొడ్డ సునీత, పట్టణ ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులుగా గౌరీశెట్టి వైష్ణవ్ లతో పాటు, ఆయా విభాగాల నూతన కార్యవర్గ సభ్యులు కూడా ఈ సందర్భంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జమ్మికుంట పురపాలక సంఘం చైర్మన్ ములుగు దిలీప్ ప్రశాంత్ కుమార్ హాజరై నూతన కమిటీలకు అభినందనలు తెలిపారు.

### ఆర్యవైశ్యుల సంక్షేమమే ధ్యేయం – లెంకలపల్లి శరత్ కుమార్:

ప్రమాణ స్వీకారం అనంతరం పట్టణ ఆర్యవైశ్య మహాసభ నూతన అధ్యక్షుడు లెంకలపల్లి శరత్ కుమార్ మాట్లాడుతూ.. ఆర్యవైశ్య కుటుంబాలకు ఏ ఆపద వచ్చినా తాము ముందుండి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. నిరుపేద ఆర్యవైశ్యులకు ప్రభుత్వ పథకాలు అందేలా ప్రత్యేక కృషి చేస్తామని, నిరుపేద యువతకు ఉపాధి కల్పనకు ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారు. అలాగే, సమాజంలోని నిరుపేద ఆర్యవైశ్యులు ఎవరైనా మరణిస్తే, వారి దహన సంస్కారాల ఖర్చులను ఆర్యవైశ్య సంఘమే భరిస్తుందని ఈ సందర్భంగా ఆయన కీలక ప్రకటన చేశారు. ఈ మహోత్సవంలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి తొడుపునూరి వెంకటేశం, కోశాధికారి పడకంటి శ్రీనివాస్, జిల్లా బాధ్యులు అయితా సుధాకర్, ఆకినపల్లి శ్రీనివాస్, ఉమ్మడి జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు బచ్చు భాస్కర్, ప్రముఖ పారిశ్రామికవేత్త బచ్చు వీర్లింగం, ప్రముఖ వైద్యులు డాక్టర్ ముక్క రాజేశ్వరయ్య, ప్రముఖ వ్యాపారి ముక్క శివకుమార్ పాల్గొన్నారు.అలాగే ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కార్యదర్శి చందా రాజు, ఆవోప జమ్మికుంట అధ్యక్షులు ఆకినపల్లి శ్రీనివాస్, వాసవి క్లబ్ జమ్మికుంట అధ్యక్షులు జి.వి. సతీష్, మండల ఆర్యవైశ్య మహాసభ మాజీ అధ్యక్షులు కొండ్లె పాపయ్య, ఐతా విజయకుమార్, ఎన్నికల కన్వీనర్ బాదం రమేష్ బాబు, కో–కన్వీనర్ రాఘవేందర్, ప్రముఖ వ్యాపారులు అయిత యుగంధర్, జడల శ్రీనివాస్, చాంబర్ ఆఫ్ కామర్స్ పూర్వ అధ్యక్షులు లెంకలపల్లి శంకరయ్యలతో పాటు పెద్ద సంఖ్యలో ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.



# ఎంపీ రఘునందన్ రావు చెరువు తో అండర్ రైల్వే బ్రిడ్జి వాటర్ సమస్య పరిష్కారం

- పూర్తిస్థాయితో అండర్ రైల్వే బ్రిడ్జి పరిష్కారం దొరికేనా?

**(వంజరపు ఎల్లం ప్రజా తీర్పు ప్రతినిధి మాసాయిపేట) జులై 12**

మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గంలోని మాసాయిపేట మండల కేంద్రం లోని బీజేపీ నాయకులు అండర్ బ్రిడ్జి వాటర్ సమస్యను ఎంపీ రఘునందన్ రావు గారి దృష్టికి తీసుకెళ్లగా ఎంపీ వెంటనే స్పందించి సంబంధిత రైల్వే డిజిఎం ఆదేశించగా. మాసాయిపేట అండర్ బ్రిడ్జి పనులు శర వేగంతో జరుగుతున్న సమయంలో బ్రిడ్జి కింద సిసి పనులను సందర్శించిన బ్రిడ్జి అండర్ వాటర్ పరిష్కారం అయితే మాసాయిపేట్, హకీంపేట్,అచ్చంపేట, ధర్పల్లి సూరారం మీదుగా మెదక్ వెళ్లే ప్రజలకు పూర్తిస్థాయి లో సమస్యను పరిష్కారం దొరుకుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు మొలుగు నాగేందర్ రెడ్డి. ఉప అధ్యక్షులు పాపన్న గారి శ్రీకాంత్. మండల బీజేపీ ప్రధాన కార్యదర్శి నవీన్ యాదవ్ మండల ఎస్సీ మోర్చా అధ్యక్షులు ఆకారం బాబు. బూత్ అధ్యక్షులు గౌరవ గళ్ళ రాములు పాల్గొనారు.



# జాతీయ స్థాయిలో గోల్డ్ మెడల్స్ సాధించిన పెన్కాక్ సిలాట్ క్రీడాకారులకు ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు అభినందనలు

**(అరికిల్ల జయకుమార్, ప్రజా తీర్పు, మంచిర్యాల మండల్)జులై 12**

మహారాష్ట్ర రాష్ట్రంలోని నాసిక్‌లో జూన్ 25 నుంచి 28 వరకు నిర్వహించిన జాతీయ స్థాయి పెన్కాక్ సిలాట్ పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్స్ సాధించిన మంచిర్యాల జిల్లాకు చెందిన 13 మంది విద్యార్థులను మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, జాతీయ స్థాయిలో ప్రతిభ చాటుతూ జిల్లాకు, రాష్ట్రానికి మంచి గుర్తింపు తీసుకువచ్చిన విద్యార్థులు మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలోనూ రాణించి దేశానికి పేరు తీసుకురావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పెన్కాక్ సిలాట్ మంచిర్యాల జిల్లా కార్యదర్శి దాసరి రాజేశ్వర్, జిల్లా అధ్యక్షుడు పోచంపల్లి వెంకటేశ్, రాష్ట్ర టెక్నికల్ చైర్మన్ రంగు శ్రీనివాస్, కోశాధికారి మెయిన్‌తో పాటు సంఘం ప్రతినిధులు, క్రీడాకారులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# మాస శివరాత్రి సందర్భంగా రాజన్న ఆలయంలో ప్రత్యేక పూజలు

**(నారుకట్ల ప్రజాతీర్పు రాజన్న సిరిసిల్ల జిల్లా) జూలై 12**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం లో ఆదివారం మాస శివరాత్రి సందర్భంగా విశేష పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ సందర్భంగా ఉదయం స్వామివారికి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం పరివార దేవతలకు ప్రత్యేక అర్చనలు నిర్వహించారు. సాయంత్రం మహా లింగార్చన కార్యక్రమంలో భాగంగా 365 జ్యోతులను వెలిగించి భక్తి శ్రద్ధలతో పూజలు చేశారు.ఈ కార్యక్రమాలను ఆలయ అర్చకులు, వేద పండితులు ఏకాంతంగా నిర్వహించారు.



# ఎన్యుమరేషన్ ఫారాల సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశాలు

**(అనంతుల శ్రీనివాస్ గౌడ్, ప్రజా తీర్పు సూర్యాపేట జిల్లా ప్రతినిధి) జూలై 12**

బీఎల్‌ఓలు ఇంటింటికీ వెళ్లి ఓటర్లకు ఎన్యుమరేషన్ ఫారాలు అందజేసి, వివరాలను సక్రమంగా నమోదు చేయాలని సూచించారు. ఆదివారం సూర్యాపేట పట్టణంలోని 29, 35, 36, 42 వార్డులో సర్ ప్రక్రియను పరిశీలించారు. ప్రతి రోజు కనీసం 2,500 ఫారాల లక్ష్యంతో పని చేసి, నిర్దేశిత గడువులోగా పెండింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. ఓటర్లు సకాలంలో ఫారాలు పూర్తి చేసి అందజేసేలా చర్యలు తీసుకోవాలని, ఎక్కడా నిర్లక్ష్యం లేకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ తెలిపారు. బిఎల్‌ఓ లు ఇంటింటికి తిరిగి ఫారం నింపాలని చెప్పారు. ఓటర్ల సంతకాలను చెక్ చేసుకోవాలని, మ్యాపింగ్ కరెక్ట్ గా చేయాలన్నారు. కార్యక్రమంలో ఆర్డిఓ వేణు మాధవరావు తహసిల్దార్ సాయి గౌడ్, బి ఎల్ ఓ లు తదితరులు పాల్గొన్నారు

# గౌడల సంప్రదాయ వృత్తిని పరిరక్షించడంలో ప్రభుత్వం విఫలం

- పాలకులు, ప్రభుత్వాలు మారినా గౌడన్నల పరిస్థితి మారలే.
- జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరు నామకరణం చేయాలి
- గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ సాధన సభలో గర్జించిన గౌడ సంఘం నాయకులు



**హుస్నాబాద్ జులై 12 ప్రజాతీర్పు**

గౌడన్నల సంప్రదాయ వృత్తిని పరిరక్షించడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని, పాలకులు, ప్రభుత్వాలు మారినా కూడా కల్లుగీత కార్మికుల పరిస్థితి మారకుండా దయనీయ స్థితిలో ఉన్నారని గౌడ సంఘం నాయకులు ఆరోపించారు.గౌడ జన హక్కుల పోరాట సమితి (మోకు దెబ్బ) ఆధ్వర్యంలో హుస్నాబాద్ పట్టణంలో విస్తృత స్థాయి గౌడ నాయకుల సమావేశం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్రంలోని నలుమూలల నుంచి భారీ సంఖ్యలో గౌడ సంఘాల నాయకులు, గౌడ సోదరులు, యువత పాల్గొని తమ ఐక్యతను చాటిచెప్పారు.ఈ సందర్భంగా గౌడ జన హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు అమరవేణి నరస గౌడ్ మాట్లాడుతూ, గౌడల సంక్షేమం, సంప్రదాయ వృత్తి పరిరక్షణ విషయంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గౌడల అభ్యున్నతి కోసం ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ రూపొందించి, ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. గౌడల ఐక్యత ద్వారానే హక్కుల సాధన సాధ్యమవుతుందని పేర్కొంటూ, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని రాష్ట్రవ్యాప్తంగా గౌడ సమాజం ఒక్క తాటిపైకి వచ్చి న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా గౌడ జన హక్కుల పోరాట సమితి జాతీయ సెక్రటరీ జనరల్ రాగుల సిద్ధి రాములు గౌడ్ మాట్లాడుతూ, రాష్ట్రంలో గౌడల సంప్రదాయ వృత్తిని పరిరక్షించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. గీత కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక నిధులు కేటాయించి, ప్రమాద బీమా, ఆరోగ్య భద్రత, వృత్తి పరికరాలపై సబ్సిడీ, మరణించిన గీత కార్మికుల కుటుంబాలకు తక్షణ ఆర్థిక సాయం, వారి పిల్లలకు ఉచిత విద్య, ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. గౌడల ఆర్థిక, సామాజిక అభ్యున్నతికి ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి, ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలన్నింటినీ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని కోరారు. గౌడల సంక్షేమమే ప్రభుత్వ సంక్షేమంగా భావించి చిత్తశుద్ధితో చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. మరోవైపు గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్ర శ్రీనివాస్ మాట్లాడుతూ, పాలకులు, ప్రభుత్వాలు మారుతున్నప్పటికీ ప్రాణాలతో చెలగాటమాడుతూ ఎత్తైన తాటి, ఈత చెట్లపైకి ఎక్కి కల్లు దించి ప్రజలకు ఆరోగ్యకరమైన సహజ పానీయాన్ని అందిస్తున్న గౌడన్నల పరిస్థితి రాష్ట్రంలో ఎంతో దయనీయంగా మారిందన్నారు. ఎన్నికల సమయంలో గౌడలకు ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేసి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని కోరారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ స్ఫూర్తితో గౌడులు అందరూ ఐక్యంగా ముందుకు వచ్చి తమ న్యాయమైన హక్కులు, డిమాండ్ల సాధన కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పలువురు గౌడ నాయకులు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం గౌడ కులస్తుల సమస్యలను పూర్తిగా విస్మరించిందని ఆవేదన వ్యక్తం చేశారు. స్వచ్ఛమైన కల్లు గీసి కుటుంబాలను పోషించే గౌడ సోదరుల బతుకులు నేడు గాలిలో దీపంలా మారాయని, ప్రతిరోజూ ప్రాణాలను పణంగా పెట్టి తాటి, ఈత చెట్లపైకి ఎక్కి జీవనం సాగిస్తున్నప్పటికీ ప్రమాదవశాత్తు ప్రాణాలు కోల్పోయినా, శాశ్వత అంగవైకల్యం వచ్చినా ప్రభుత్వం నుంచి సరైన ఆర్థిక సహాయం అందడం లేదన్నారు. పేరుకే సంక్షేమ పథకాలు ప్రకటిస్తున్నారని, క్షేత్రస్థాయిలో గౌడ కుటుంబాలకు న్యాయం జరగడం లేదని విమర్శించారు. వృత్తి ప్రమాదాల కారణంగా అనేక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, గీత కార్మికులకు ప్రత్యేక బీమా, ప్రమాద పరిహారం, కుటుంబ సభ్యులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. తాటి చెట్టు ఎక్కడం అత్యంత ప్రమాదకరమైన వృత్తి అయినప్పటికీ, ఆ కష్టాన్ని ప్రభుత్వం గుర్తించడం లేదని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో హరితహారం కార్యక్రమంలో భాగంగా ఈత, తాటి చెట్లను పెద్దఎత్తున నాటేవారని, అయితే ప్రస్తుత ప్రభుత్వం ఆ కార్యక్రమాన్ని పూర్తిగా విస్మరించి గౌడల జీవనాధారమైన తాటి, ఈత చెట్ల అభివృద్ధిని నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక కార్యాచరణ చేపట్టి తాటి, ఈత మొక్కలను విస్తృతంగా నాటి, వాటి సంరక్షణకు ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు. అదేవిధంగా ప్రతి నియోజకవర్గంలో గౌడ సంఘాలకు శాశ్వత స్థలం కేటాయించి, అన్ని వసతులతో కూడిన గౌడ కమ్యూనిటీ హాళ్లను నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గౌడ సంఘాల సామాజిక, సాంస్కృతిక, విద్యా కార్యక్రమాల నిర్వహణకు కమ్యూనిటీ హాళ్లు ఎంతో అవసరమని పేర్కొన్నారు. ప్రభుత్వం గౌడ సంఘాలకు గతంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరును జనగామ జిల్లాకు నామకరణం చేయాలని కోరారు. రాష్ట్రంలోని మద్యం దుకాణాల కేటాయింపులో గౌడలకు 25 శాతం రిజర్వేషన్ కల్పించాలని, మద్యం దుకాణాల లైసెన్సులను కాలపరిమితి లేకుండా జీవితకాల లైసెన్సులుగా మార్చాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా గౌడ కుటుంబాలకు పంపిణీ చేస్తున్న కాటమయ్య రక్షలను తూతూ మంత్రంగా కాకుండా ప్రతి అర్హుడికి అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేస్తున్న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఆయన జయంతి నాటికి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గౌడలు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు, గ్రామీణ సంస్కృతికి వెన్నెముకగా నిలుస్తున్నప్పటికీ వారి సంక్షేమం, సంప్రదాయ వృత్తి పరిరక్షణ విషయంలో ప్రభుత్వాలు నిర్లక్ష్య వైఖరిని అవలంబిస్తున్నాయని నాయకులు విమర్శించారు. కల్లు గీత కార్మికులకు ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ప్రమాద బీమా కల్పించాలని, అంగవైకల్యం పొందిన వారికి గౌరవప్రదమైన పింఛన్ ఇవ్వాలని, మరణించిన కుటుంబాలకు తక్షణ ఆర్థిక సాయం అందించాలని, వారి పిల్లలకు ఉచిత విద్య, ఉద్యోగాల్లో ప్రాధాన్యత కల్పించాలని, గౌడల సంప్రదాయ వృత్తిని కాపాడేందుకు ప్రభుత్వం ప్రత్యేక విధానాన్ని రూపొందించాలని డిమాండ్ చేశారు.గౌడల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా దశలవారీ ఉద్యమాలు చేపట్టి, అవసరమైతే "చలో హైదరాబాద్" కార్యక్రమానికి పిలుపునిస్తామని గౌడ జన హక్కుల పోరాట సమితి నాయకులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గౌడ జన హక్కుల పోరాట సమితి జాతీయ, వివిధ జిల్లాల గౌడ సంఘాల నాయకులు, ప్రతినిధులు, యువ నాయకులు, గౌడ కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఓటర్ సవరణ ప్రక్రియపై ప్రజలకు పూర్తిస్థాయి అవగాహన కల్పించాలి

- ముస్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్

**నర్సంపేట జూలై 12 ప్రజా తీర్పు**

ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయాలంటే ఎన్నికల ప్రక్రియపై ప్రతి పౌరుడికి సరైన అవగాహన ఉండటం ఎంతో అవసరమని నర్సంపేట మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీ లక్ష్మీరామానంద్ అన్నారు.. నర్సంపేట పట్టణానికి చెందిన 25వ వార్డులో ప్రతి ఎస్ఐఆర్ ఓటర్ సవరణ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా పరిశీలించిన అనంతరం చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్ మాట్లాడుతూ అర్హుడైన ఓటరు పేరు ఎన్నికల జాబితాలో ఉండేలా ఎన్నికల సంఘం చేపడుతున్న ప్రతి ప్రక్రియకు ప్రజలు బాధ్యతాయుతంగా సహకరించాలని కోరాను ఎస్ఐఆర్ ప్రక్రియలో ఓటరు నమోదు వివరాల ధృవీకరణ అవసరమైన సవరణలు, అర్హులైన ప్రతి పౌరుడి పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా తీసుకోవాల్సిన చర్యలు వంటి అంశాలపై ప్రజలకు స్పష్టమైన సమాచారం అందించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ప్రజల్లో ఉన్న సందేహాలను నివృత్తి చేయడంతో పాటు ఎన్నికల ప్రక్రియపై విశ్వాసాన్ని మరింత పెంపొందించేందుకు ఇటువంటి అవగాహన కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని అభిప్రాయపడ్డాను ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైన రాజ్యాంగబద్ధ హక్కు ప్రతి అర్హుడైన పౌరుడు తన ఓటు హక్కును పరిరక్షించుకోవడంతో పాటు ఎన్నికల సంఘం సూచించిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని విజ్ఞప్తి చేస్తున్నాను అలాగే ఎలాంటి అపోహలు అసత్య ప్రచారాలను నమ్మకుండా అధికారిక సమాచారాన్నే విశ్వసించాలని కోరుతున్నాను అని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సీనియర్ నాయకుడు కాట ప్రభాకర్, బిఎల్ఓ చింతల మౌనిక, కాట రాహుల్, కాట అఖిల్, ముద్రబోయిన రాజు, పొలాబోయిన ప్రణయ్ భాస్కర్, భూక్యా గణేష్, చీకటి శివమణి, కిసరి భార్గవ్, తదితరులు పాల్గొన్నారు..



## సింగరేణి విశ్రాంత ఉద్యోగులను ఉద్యమకారులుగా గుర్తించాలి

- ఎంఎల్సీ ఎం కోదండ రాం కు వినతి పత్రం

అందజేసిన సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం

**(దండే భూమన్న ప్రజా తీర్పు మంచిర్యాల జిల్లా ప్రతినిధి) జూలై 12**

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తెలంగాణ పోల్టికల్ జేఏసీ ఇచ్చిన పిలుపు లో భాగంగా సింగరేణి వ్యాప్తంగా తమ వేతనాలను కూడా నష్టపోయి 38 రోజులు సకల జనుల సమ్మె చేసిన సింగరేణి విశ్రాంత ఉద్యోగులను కూడా తెలంగాణ ఉద్యమ కరులుగా గుర్తించే విధంగా కృషి చేయాలని ఈరోజు మంచిర్యాల జిల్లా కేంద్రంలోని జవీ= పైన ఫంక్షన్ హాల్ లో జరిగిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా తెలంగాణ ఉద్యమ కారుల సమావేశం లో పాల్గొనడానికి వచ్చిన తెలంగాణ పోల్టికల్ జేఏసీ చైర్మన్ , ఎంఎల్సీ ఎం కోదండ రాం సార్ గారికి సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు 250 గజాల ఇంటి స్థలం, 50,000 వేల రూపాయల పెన్షన్, ఉద్యమ కారులకు గుర్తింపు కార్డులు, ఉచితంగా బస్ , ట్రైన్ లలో రవాణా సౌకర్యం, ఉచితంగా విద్య, కార్పొరేట్ హాస్పిటల్ లో వైద్యం , తదితర సౌకర్యాలను సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు కూడా ఉద్యమ కరులుగా గుర్తించి ఆదుకునే విధంగా కృషి చేయాలని కోదండ రాం గారిని కోరారు. సకల జనుల సమ్మె లో పాల్గొన్న కొంత మంది కార్మికులకు మాత్రమే ఆనాటి ౧=వా ప్రభుత్వం స్పెషల్ లీవ్ లు గా పరిగణించి వేతనాలు చెల్లించారని , వేలాది మంది కార్మికులు సకల జనుల సమ్మె కాలం లో వారికి ఉన్న సిక్ లీవ్ లు పెట్టుకోవడం మూలాన , సిక్ లీవు లు పెట్టుకున్న కార్మికులకు కూడా స్పెషల్ లీవు లు గా భావించి వీరికి కూడా వేతనాలు చెల్లించే విధంగా ప్రభుత్వం తో , సింగరేణి యాజమాన్యం తో చర్చలు జరిపి న్యాయం చేయాలని వినతి పత్రం లో కోరినారు .ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కారుల ఐక్య వేదిక, సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య, గౌరవ అధ్యక్షులు రాళ్ళబండి రాజన్న, ప్రధాన కార్యదర్శి పుదారి నర్సయ్య, ఉపాధ్యక్షులు ఏ గంగయ్య, నాయకులు ఎం అంజయ్య , దేవులపల్లి రామస్వామి , మేడ రాజలింగు , రాజు , టీ జనార్దన్ స్వామి తదితరులు పాల్గొన్నారు.



## పీఎం కిసాన్ లబ్దిదారులకు అలర్ట్.. ఈ పని చేయకపోతే మీకు డబ్బులు కట్..

పీఎం కిసాన్ లబ్దిదారులకు అలర్ట్. మీకు 23 విడత సొమ్ము ఇంకా అందలేదా. అయితే జాగ్రత్త పడింది. లేకపోతే 24వ విడత సొమ్ము కూడా నిలిచిపోవచ్చు. ఇందుకు అనేక కారణాలు ఉన్నాయి. మీరు ఇప్పుడే సమస్యను సరిదిద్దుకుంటే 23 విడత నగదుతో పాటు 24వ విడత సొమ్ము పొందవచ్చు. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకం కింద కేంద్ర ప్రభుత్వం ప్రతీ ఏడాది దేశవ్యాప్తంగా లక్షలాది మంది రైతులకు ఆర్థిక సహాయం అందిస్తోన్న విషయం తెలిసిందే. అర్హులైన రైతులకు ప్రతి సంవత్సరం రూ. 6,000 చొప్పున మూడు సమాన వాయిదాల్లో రూ. 2 వేల చొప్పున నేరుగా వారి బ్యాంకు ఖాతాలకు బదిలీ చేస్తోంది. అయితే గత నెలలో విడుదలైన 23వ వాయిదాను చాలా మంది లబ్ధిదారులు అందుకోలేదు. మీ చెల్లింపు ఇంకా పెండింగ్‌లో ఉంటే ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. చాలా సందర్భాలలో పత్రాలు లేదా ఖాతా వివరాలలో చిన్న పొరపాట్ల కారణంగా డబ్బు నిలిచిపోతుంది. 24వ వాయిదా విడుదల కావడానికి ముందే ఈ పొరపాట్లను సరిదిద్దుకోవడం ద్వారా మీరు పెండింగ్‌లో ఉన్న మొత్తంతో పాటు తదుపరి చెల్లింపును కూడా పొందవచ్చు. అదెలా అనేది ఒకసారి చూద్దాం.




## పోస్టాఫీసుల్లో డబ్బులు డిపాజిట్ లేదా విత్ డ్రా చేస్తున్నారా..? రూల్స్ అన్నీ మారాయ్.. కొత్త నిబంధనలు అమల్లోకి..

పోస్టాఫీస్ డిపాజిట్స్, విత్ డ్రాలకు సంబంధించి మార్పులు చోటుచేసుకున్నాయి. ఇక నుంచి పేపర్ లెస్ విధానంలో ట్రాన్సాక్షన్లు జరుగుతున్నాయి. ఆధార్ ఈకేవైసీ ద్వారా పేపర్ వర్క్ లేకుండానే లావాదేవీలు నిర్వహించవచ్చు. దేశంలోని ఏ పోస్టాఫీసుల్లో అయినా లావాదేవీలు చేయవచ్చు. కొత్త రూల్స్ ఏంటంటే. దేశంలో పోస్టాఫీసులు ప్రజలకు అనేక సేవలను అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. బ్యాంకింగ్ సేవలతో పాటు కొరియల్ సేవలను మారుమూల గ్రామాల ప్రజలకు కూడా అందిస్తోంది. పోస్టాఫీసులు చాలా గ్రామాల్లోనూ ఉంటాయి. దీంతో ప్రజలు సులువుగా అక్కడికి వెళ్లి సేవలు పొందుతూ ఉంటారు. అయితే ప్రజలకు మరింత సులువుగా సేవలు అందించేందుకు పోస్టాఫీస్ కీలక నిర్ణయం తీసుకుంది. డిపాజిట్, విత్ డ్రాలను మరింత సులభతరం చేసింది. ఇక నుంచి పోస్టాఫీసుల్లో నగదు డిపాజిట్ చేయాలన్నా లేదా విత్ డ్రా చేయాలన్నా పేపర్ వర్క్ ఎలాంటిది ఉండదు. ఈ మేరకు పేపర్ లెస్ విధానాన్ని పోస్టాఫీస్ ప్రవేశపెట్టింది. ఇక నుంచి ఆధార్ బయోమెట్రిక్ ద్వారా లావాదేవీలు నిర్వహించనుంది. తాజాగా ఈ కొత్త సదుపాయాన్ని పోస్టాఫీసుల్లో ప్రవేశపెట్టారు. చిన్న మొత్తాల్లో డిపాజిట్, విత్ డ్రాలకు ఆధార్ ఈకేవైసీ సిస్టమ్‌ను తీసుకొచ్చింది. జూన్ 22వ తేదీ నుంచి ఈ కొత్త నిబంధనలు అమల్లోకి వచ్చాయి. అయితే కేవలం సింగిల్ ఖాతాలకు మాత్రమే ఈ నిబంధన వర్తిస్తుంది. మైనర్ లేదా జాయింట్ అకౌంట్లకు ఈ రూల్ వర్తించదు. ఇప్పటివరకు డిపాజిట్ చేయాలంటే డిపాజిట్ స్లిప్‌పై పేరు, అకౌంట్ నెంబర్, అమౌంట్ వివరాలు రాసి అందించాల్సి వచ్చేది.



## రూ.50 లక్షల హోమ్ లోన్ తీసుకోవడానికి మీకు నెలకు ఎంత జీతం ఉండాలో తెలుసా?

బ్యాంకు రుణం తుది రుణ మొత్తం దరఖాస్తుదారుడి క్రెడిట్ స్కోర్, ప్రస్తుత రుణ భారం, వయస్సు, ఉద్యోగ స్థిరత్వం, రుణ కాలపరిమితిపై ఆధారపడి ఉంటుంది. మంచి క్రెడిట్ స్కోర్ ఉండటం వల్ల రుణం సులభంగా, సాపేక్షంగా తక్కువ వడ్డీ రేటుతో ఆమోదం పొందే అవకాశాలు కూడా పెరుగుతాయి.. ప్రతి ఒక్కరూ తమకంటూ ఒక సొంత ఇల్లు ఉండాలని కోరుకుంటారు. కానీ అన్నింటి ధరలు రోజురోజుకీ పెరుగుతున్నాయి. అందుకే సామాన్యుడికి గృహ రుణం అనేదే అతిపెద్ద ఆశ. మరి ఒక మంచి ఇల్లు లేదా ఫ్లాట్ కొనడానికి రుణం తీసుకోవాలంటే ఒక వ్యక్తికి ఎంత జీతం ఉండాలో మీకు తెలుసా? ఏదైనా బ్యాంకు లేదా ఆర్థిక సంస్థ రుణం మంజూరు చేసే ముందు అనేక విషయాలను లెక్కిస్తుంది. ఆ తర్వాత వారు రుణ మొత్తాన్ని నిర్ణయిస్తారు. గృహ రుణాన్ని ఆమోదించేటప్పుడు, రుణదాతలు సాధారణంగా స్థిర బాధ్యత–ఆదాయ నిష్పత్తి (ఖీ౦×=)ని ఉపయోగిస్తారు. ఒక వ్యక్తి తన నెలవారీ ఆదాయంలో ఎంత మొత్తాన్ని జువీ×గా సురక్షితంగా చెల్లించవచ్చో ఈ సూచిక తెలియజేస్తుంది. సాధారణంగా మొత్తం జువీ× నెలవారీ ఆదాయంలో 50 శాతానికి మించకుండా ఉండటం ముఖ్యం. ప్రస్తుత 9 శాతం వడ్డీ రేటు, 30 సంవత్సరాల రుణ కాలపరిమితి ఆధారంగా లెక్కిస్తే 50 లక్షల వరకు గృహ రుణానికి ఈఎంఐ సుమారుగా రూ. 40,231 వరకు ఉంటుంది. మరోవైపు మీరు 8 శాతం వడ్డీ రేటుతో రుణం తీసుకుంటే ఈఎంఐ రూ. 36,688 వరకు ఉంటుంది.

## పీఎఫ్ ఖాతాదారులకు గుడ్ న్యూస్.. పాస్ బుక్ పోర్టల్ వచ్చేసింది.. ఇలా వడ్డీని చూస్కోండి..

ఈపీఎఫ్ఓ కీలక నిర్ణయం తీసుకుంది. పీఎఫ్ పాస్ బుక్ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఇప్పటినుంచి ఈపీఎఫ్ఓ ఖాతాదారులు తమ పీఎఫ్ బ్యాలెన్స్‌ను పాస్ బుక్ ద్వారా చెక్ చేసుకోవచ్చు. అలాగే పీఎఫ్ వడ్డీ జమ అయింది. దీంతో ఖాతాదారులు వడ్డీని చెక్ చేసుకుంటున్నారు. ఈపీఎఫ్ఓ ఖాతాదారులకు గుడ్ న్యూస్. పీఎఫ్ పాస్‌బుక్ సేవలు ఆన్‌లైన్‌లో అందుబాటులోకి వచ్చాయి. మొన్నటివరకు సిస్టమ్ అప్డేషన్ కారణంగా పీఎఫ్ పాస్‌బుక్ సేవలు నిలిచిపోయాయి. జూన్ 26వ తేదీ నుంచి పాస్ బుక్ సేవలు నిలిచిపోయాయి. జులై 3వ తేదీ నుంచి పీఎఫ్ వెబ్ సైట్ ప్రారంభమవ్వగా.. పాస్ బుక్ సేవలు అందుబాటులోకి రాలేదు. నేటి నుంచి పాస్ బుక్ సేవలు అందుబాటులోకి వచ్చాయి. ఈపీఎఫ్ఓ ఖాతాదారులకు గుడ్ న్యూస్. పీఎఫ్ పాస్‌బుక్ సేవలు ఆన్‌లైన్‌లో అందుబాటులోకి వచ్చాయి. మొన్నటివరకు సిస్టమ్ అప్డేషన్ కారణంగా పీఎఫ్ పాస్‌బుక్ సేవలు నిలిచిపోయాయి. జూన్ 26వ తేదీ నుంచి పాస్ బుక్ సేవలు నిలిచిపోయాయి. జులై 3వ తేదీ నుంచి పీఎఫ్ వెబ్ సైట్ ప్రారంభమవ్వగా.. పాస్ బుక్ సేవలు అందుబాటులోకి రాలేదు. నేటి నుంచి పాస్ బుక్ సేవలు అందుబాటులోకి వచ్చాయి. ఖాతాదారులు




ఇప్పటినుంచి తమ పీఎఫ్ బ్యాలెన్స్ చెక్ చేసుకోవచ్చు. ఈపీఎఫ్ వడ్డీని జమ చేసింది. వడ్డీని ఖాతాదారులు పాస్ బుక్‌లో చూడవచ్చు. ఈపీఎఫ్ఓ దాదాపు రెండు వారాల నిర్వహణ తర్వాత తన పాస్‌బుక్ పోర్టల్‌ను పునరుద్ధరించడంతో అందరూ వడ్డీని చెక్ చేసుకుంటున్నారు. దీనివల్ల లక్షలాది మంది చందాదారులు తమ పీఎఫ్ ఖాతా స్టేట్‌మెంట్‌లను ఆన్‌లైన్‌లో మరోసారి పొందుతున్నారు. ఖాతాదారులు ఇప్పటినుంచి తమ పీఎఫ్ బ్యాలెన్స్ చెక్ చేసుకోవచ్చు. ఈపీఎఫ్ వడ్డీని జమ చేసింది. వడ్డీని ఖాతాదారులు పాస్ బుక్‌లో చూడవచ్చు.

# రెండడుగుల దూరంలో.. క్వార్టర్స్‌లో రెచ్చిపోయిన అర్జెంటీనా

రెండడుగుల దూరంలో.. క్వార్టర్స్‌లో రెచ్చిపోయిన అర్జెంటీనా సాకర్ ప్రపంచకప్‌లో వరుసగా రెండో ట్రోఫీయే లక్ష్యంగా సాగుతున్న డిఫెండింగ్ చాంపియన్ అర్జెంటీనా ఆ దిశగా మరో అడుగు ముందుకేసింది. భారత కాలమానం ప్రకారం ఆదివారం ఉదయం ఉత్కంఠగా సాగిన పోరులో అర్జెంటీనా.. 3–1తో స్విట్జర్లాండ్‌ను ఓడించి సెమీస్‌కు ప్రవేశించింది.

- ఎక్స్‌ట్రా టైమ్‌లో రెండు గోల్స్‌తో సెమీస్‌కు
- ముగిసిన స్విట్జర్లాండ్ పోరాటం
- సెమీస్‌లో ఇంగ్లండ్‌తో ఢీ



సాకర్ ప్రపంచకప్‌లో వరుసగా రెండో ట్రోఫీయే లక్ష్యంగా సాగుతున్న డిఫెండింగ్ చాంపియన్ అర్జెంటీనా ఆ దిశగా మరో అడుగు ముందుకేసింది. భారత కాలమానం ప్రకారం ఆదివారం ఉదయం ఉత్కంఠగా సాగిన పోరులో అర్జెంటీనా.. 3–1తో స్విట్జర్లాండ్‌ను ఓడించి సెమీస్‌కు ప్రవేశించింది. నిర్ణీత సమయంలో స్కోర్లు 1–1తో సమమైనా ఎక్స్‌ట్రా టైమ్‌లో రెండు గోల్స్‌తో రెచ్చిపోయిన మెస్సీ సేన.. 72 ఏండ్ల తర్వాత ఈ టోర్నీ క్వార్టర్స్‌కు చేరిన స్విస్‌కు చెక్ పెట్టింది. అర్జెంటీనా తరపున అలెక్సిస్ మ్యాక్ అలిస్టర్ (10వ నిమిషంలో), జులియన్ అల్వరెజ్ (112వ), లౌటారొ మార్టినెజ్ (120ం1వ) చెరో గోల్స్ చేసి తమ జట్టును తిరుగులేని స్థితిలో నిలిపారు. స్విస్ నుంచి డన్ డొయె (67వ) ఏకైక గోల్ కొట్టాడు. ఈ గెలుపుతో అర్జెంటీనా.. వచ్చే గురువారం ఇంగ్లండ్‌తో జరుగబోయే సెమీస్‌లో అమీతుమీ తేల్చుకోనుంది.

### నిలువరించిన స్విస్

రౌండ్ ఆఫ్–32లో కాబొ వెర్దెతో, ప్రిక్వార్టర్స్‌లో ఈజిప్ట్‌తో జరిగిన మ్యాచ్‌లతో పోలిస్తే అర్జెంటీనా ఈ పోరులో ఆది నుంచే ప్రత్యర్థిపై ఎటాకింగ్‌కు దిగింది. కానీ ఆటలో బంతిపై సగం కంటే ఎక్కువసేపు బంతిని తమ నియంత్రణలోనే ఉంచుకున్నా స్విస్ రక్షణ శ్రేణి వారిని సమర్థవంతంగా నిలువరించింది. ఆట ఆరంభంలోనే వచ్చిన కార్నర్ కిక్‌ను అర్జెంటీనా గోల్‌గా మలుచుకుంది. మెస్సీ అందించిన బంతిని గోల్ పోస్ట్‌కు సమీపంలో ఉన్న అలిస్టర్.. తలతో నెట్‌లోకి పంపి గోల్స్ ఖాతా తెరిచాడు. ఆ తర్వాత స్విస్ డిఫెన్స్‌తో మెస్సీ అండ్ కో.ను విసిగించింది. గత 5 మ్యాచ్‌ల్లో ప్రత్యర్థులకు 3 గోల్స్ మాత్రమే ఇచ్చుకున్న ఆ జట్టు.. అర్జెంటీనా గోల్స్ చేయకుండా నిలువరించడంలో పూర్తిగా విజయవంతమైంది. సెకండాఫ్‌లో స్విట్జర్లాండ్ ప్లేయర్ల నుంచి బంతిని అందుకున్న డోయె.. దుర్భేధ్యమైన అర్జెంటీనా డిఫెన్స్‌ను దాటుకుంటూ గోల్ సాధించడంతో స్కోర్లు సమమయ్యాయి. అయితే ఆ కొద్దిసేపటికే ఆ జట్టు బ్రీల్ ఎంబోలాకు రెడ్ కార్డు రావడంతో పదిప్లేయర్లతోనే ఆడినా ప్రత్యర్థిని అడ్డుకోవడంలో సఫలమైంది.

### ఫినిషింగ్ టచ్

నిర్ణీత సమయంలో గోల్స్ కోసం ఇరుజట్లు యత్నించినా ఫలితం లేకపోవడంతో ఆట అదనపు సమయానికి దారితీయసింది. దీంతో గత మ్యాచ్‌ల్లో మాదిరిగానే అర్జెంటీనా అభిమానుల్లో మరోసారి ఉత్కంఠ రేగింది. అయితే స్విస్ గోల్ కార్నర్ సమీపం నుంచి లోపెజ్ అందించిన పాస్‌ను అందుకున్న అల్వరెజ్.. బాక్స్ ఆవలినుంచి బంతిని స్విస్ డిఫెన్స్ ప్లేయర్ల తలల మీదుగా బలంగా తన్ని గోల్ కొట్టడంతో అర్జెంటీనా ఊపిరి పీల్చుకుంది. ఎక్స్‌ట్రా టైమ్ ముగుస్తుందనగా మార్టినెజ్ చేసిన సూపర్ గోల్‌తో ఆ జట్టు ఘనవిజయం సాధించింది.

### బెల్లింగ్‌హమ్ డబుల్ ధమాకా

వరల్డ్ కప్ ఫేవరెట్లలో ఒకటైన ఇంగ్లండ్ సైతం మెగా టోర్నీ సెమస్‌కు చేరుకుంది. ఆదివారం తెల్లవారుజామున మియామి గార్డెన్స్‌లో జరిగిన పోరులో ఇంగ్లండ్.. 2–1తో నార్వేను చిత్తుచేసి ఆ జట్టు పోరాటానికి తెరదించింది. టోర్నీలో దుమ్మురేపుతున్న ఇంగ్లిష్ స్టార్ ప్లేయర్ జూడ్ బెల్లింగ్‌హమ్ (45ం2వ, 93వ) డబుల్ ధమాకాతో ఆ జట్టు 2018 తర్వాత వరల్డ్ కప్ సెమీస్‌కు అర్హత సాధించింది. గ్రూప్, నాకౌట్ దశలో స్ఫూర్తిదాయక ఆటతో ఆకట్టుకున్న నార్వే పోరాటం క్వార్టర్స్‌లోనే ముగిసింది. ఆండ్రియస్ (36వ) గోల్‌తో మ్యాచ్‌లో తొలి గోల్ కొట్టి ఆ తర్వాత ప్రత్యర్థికంటే ఎక్కువసార్లు ఇంగ్లిష్ గోల్ పోస్ట్‌పై ఎదురుదాడులకు దిగినా నార్వేకు హ్యారీ కేన్ సేన ఆ అవకాశమివ్వలేదు. కానీ ఫస్టాఫ్ స్టాపేజ్ టైమ్‌తో పాటు నిర్దేశిత సమయం ముగుస్తుందనగా బెల్లింగ్‌హమ్ మ్యాజిక్‌తో 'త్రీ లయన్స్' సెమీస్ బెర్తును ఖాయం చేసుకుంది. 1



1 ఫిఫా ర్యాంకింగ్స్‌లో తొలి నాలుగు స్థానాల్లో ఉన్న జట్లు ప్రపంచకప్ సెమీస్‌కు చేరడం ఇదే మొదటిసారి.

### సెమీస్‌లో ఎవరితో ఎవరు?

జూలై 15 ఫ్రాన్స్ ఇ స్పెయిన్

జూలై 16 అర్జెంటీనా ఇ ఇంగ్లండ్



## గెలుపు దిశగా భారత్... యస్తికా రికార్డు శతకం

ప్రఖ్యాత లార్డ్స్‌లో ఇంగ్లండ్‌తో జరుగుతున్న ఏకైక టెస్టులో భారత జట్టు విజయానికి నాలుగు వికెట్ల దూరంలో నిలిచింది. రెండో ఇన్నింగ్స్‌లో యస్తికా భాటియా (158 బంతుల్లో 113, 14 ఫోర్లు) లార్డ్స్‌లో సెంచరీ చేసిన తొలి భారత మహిళా బ్యాటర్‌గా రికార్డు శతకం చేయగా సెకండ్ ఇన్నింగ్స్‌ను భారత్ 341/7 వద్ద డిక్లేర్డ్ చేసింది. 154/1తో మూడో రోజు ఆట ఆరంభించిన భారత్.. స్మృతి (70) వికెట్ త్వరగానే కోల్పోయినా యస్తికా, రిచా ఘోష్ (50 నాటౌట్) రాణించడంతో ప్రత్యర్థి ఎదుట 457 పరుగుల కొండంత లక్ష్యాన్ని నిలిపింది. భారీ ఛేదనలో మూడో రోజు ఆట చివరికి ఇంగ్లిష్ జట్టు.. 40 ఓవర్లలో 6వికెట్ల నష్టానికి 130 రన్స్ చేసింది. అమీ జోన్స్ (52 బ్యాటింగ్) ఆ జట్టును ఆదుకుంది. ఈ మ్యాచ్‌లో ఇంగ్లండ్ గెలవాలంటే ఆఖరి రోజు 327 రన్స్ చేయాలి.

## సినర్‌దే వింబుల్డన్.. ఫైనల్లో జ్వెరెవ్‌కు పరాభవం



ప్రతిష్టాత్మక వింబుల్డన్‌లో డిఫెండింగ్ చాంపియన్ యానిక్ సినర్ తన టైటిల్‌ను నిలబెట్టుకున్నాడు. ఆదివారం రాత్రి సుమారు 4 గంటల పాటు హోరాహోరీగా సాగిన పోరులో ఈ టాప్ సీడ్ ఇటలీ కుర్రాడు.. 6–7 (7/9), 7–6 (7/2), 6–3, 6–4తో అలగ్జాండెర్ జ్వెరెవ్ (జర్మనీ)ను చిత్తుచేసి వరుసగా రెండో ఏడాది టైటిల్ దక్కించుకున్నాడు. తొలి సెట్‌ను కోల్పోయినా తర్వాత ధాటిగా ఆడిన సినర్.. వరుసగా మూడు సెట్లు గెలిచి విజేతగా నిలిచాడు.

## మెక్‌కల్లమ్‌కు గుడ్‌బై!

ఇంగ్లండ్ టెస్టు క్రికెట్ తీరును మార్చి 'బజ్‌బాల్' ఆటతో ఆ దేశంలో ఈ ఫార్మాట్‌ను జనరంజకంగా మార్చిన మాస్టర్ మైండ్ బ్రెండన్ మెక్‌కల్లమ్‌కు ఇంగ్లండ్ అండ్ వేల్స్ క్రికెట్ బోర్డు (ఈసీబీ) షాకిచ్చింది. అతడిని హెడ్‌కోచ్ బాధ్యతల నుంచి తప్పిస్తూ సంచలన నిర్ణయం తీసుకుంది. 2022లో టెస్టు హెడ్‌కోచ్‌గా బాధ్యతలు స్వీకరించిన మెక్‌కల్లమ్.. సారథిగా స్టోక్స్ ఆట నుంచి నిష్క్రమించిన కొద్దిరోజులకే టెస్టు కోచింగ్ పదవిని కోల్పోవడం గమనార్హం.



## తల్లి మళ్లీ పెళ్లి చేసుకుంటే తప్పేంటి? ఓటీటీలోకి విజయ్ ఆంటోని లేటెస్ట్ సినిమా.. స్ట్రీమింగ్ ఎక్కడంటే?

బిక్షగాడు సినిమాతో తెలుగులోనూ మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు విజయ్ ఆంటోని. తమిళంలో అతను నటించిన ప్రతి సినిమా తెలుగులోనూ రిలీజ్ అవుతోంది. అలా విజయ్ ఆంటోని ప్రధాన పాత్రలో తెరకెక్కిన లేటెస్ట్ సినిమా 'వంద దేవుళ్లు'. బిక్షగాడు సినిమాను తెరకెక్కించిన డైరెక్టర్ శశినే ఈ మూవీకి దర్శకత్వం వహించాడు. బిక్షగాడు లాంటి సూపర్ హిట్ సినిమా తర్వాత హీరో విజయ్ ఆంటోనీ, డైరెక్టర్ శశి కాంబినేషన్‌లో వచ్చిన సినిమా 'వంద దేవుళ్లు'. (తమిళంలో 'నూరు సామి' గా రిలీజైంది). జూన్ 19న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమా డీసెంట్ హిట్ గా నిలిచింది. కమర్షియల్ గా వసూళ్లు సాధించకపోయినా కంటెంట్ పరంగా విమర్శకుల ప్రశంసలు అందుకుంది. విజయ్ ఆంటోని ఫిల్మ్ కార్పొరేషన్, సర్వంత రామ్ క్రియేషన్స్ బ్యానర్స్‌పై విజయ్ ఆంటోని, రామాంజనేయులు జువ్వాజి సంయుక్తంగా ఈ సినిమాను నిర్మించారు. విజయ్ ఆంటోనితో పాటు శ్వాసిక, అజయ్ దిషాన్, లిజోమోల్ జోసే, శక్తి, కావ్య అనిల్, కరుణాస్ తదితరులు ప్రధాన పాత్రలు పోషించారు. థియేటర్లలో ఓ మోస్తరుగా ఆడిన వంద దేవుళ్లు సినిమా ఇప్పుడు ఓటీటీలోకి రానుంది. ఈ సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను ప్రముఖ ఓటీటీ సంస్థ జీ 5 సొంతం చేసుకుంది. జులై చివరి వారంలో కానీ ఆగస్ట్ మొదటి వారంలో కానీ ఈ సినిమా స్ట్రీమింగ్ అయ్యే ఛాన్స్ ఉంది. త్వరలోనే అఫీషియల్ రిలీజ్ డేట్ అనౌన్స్ చేయనున్నారు.

## ఒకే పాట.. నాలుగు గొంతులు.. గానకోకిల జానకమ్మ అద్భుతం..

జానకమ్మ.. ఈ పేరు చెప్పగానే మధురమైన గాత్రం.. అలాగే అల్లరి చేస్తూ పాటలు పాడే చిన్నపిల్ల వాయిస్ గుర్తొస్తుంది. తన గాత్రంతో వేలాది పాటలు పాడి సినీ సంగీత ప్రపంచంలో కోట్లాది మంది అభిమానుల హృదయాలు గెలుచుకున్నారు. భారతీయ సంగీత ప్రపంచంలో గానకోకిల జానకమ్మ స్థానం అద్వితీయం. కేవలం పాట పాడటమే కాదు, ఆ పాటలోని పాత్రలకు అనుగుణంగా తన స్వరాన్ని మార్చడం (ఎశీఱషవ వీశీఎబశ్రీఫ్ఱశీఅ) జానకమ్మకు వెన్నతో పెట్టిన విద్య. దీనికి నిదర్శనంగా నిలిచే ఒక అద్భుతమైన వీడియో ఇప్పుడు యూట్యూబ్‌లో సంగీత ప్రియులను విశేషంగా ఆకట్టుకుంటోంది. "రావమ్మ దుర్గమ్మ" (=ఖఙఖఎఖ ఙబతీస్త్రఖఎఖ) అనే ప్రైవేట్ భక్తి గీతంలో జానకమ్మ ఏకంగా నాలుగు విభిన్న గొంతులతో (4 ఎశీఱషవం) పాడి శ్రోతలను ఆశ్చర్యపరిచారు. ఈ ప్రత్యేకమైన వీడియో ఎస్ జానకి చిన్న పాప (జష్ట్రఱశ్రీ), ఒక పురుషుడు (మీఖశ్రీవ), ఒక సాధారణ స్త్రీ (ఖీవఎఖశ్రీవ), ఒక వృద్ధురాలి (ూశ్రీ ఝఖఎ) గొంతులతో పాటను ఎంతో అందంగా అలరించారు. సాధారణంగా ఒకే పాటను వేర్వేరు గాయనీ గాయకులతో పాడించడం చూస్తుంటాం. కానీ, ఈ పాటలో మాత్రం ఆయా పాత్రల హావభావాలను, వయసు తారతమ్యాలను కేవలం తన స్వర వైవిధ్యంతోనే జానకమ్మ పలికించడం విశేషం.



అక్కినేని అఖిల్ హీరోగా నటించిన లెనిన్ సినిమాకు భారీ కలెక్షన్లు వస్తున్నాయి. మొదటి రోజే రూ. 16 కోట్లకు పైగా కలెక్షన్లు రాబట్టిన అయ్యగారి సినిమా వీకెండ్ లో మరింత అదరగొట్టింది. శనివారం (జులై11) లెనిన్ సినిమాకు రికార్డు కలెక్షన్లు వచ్చాయి. ఎట్టకేలకు హీరో అఖిల్ ఓ మంచి సాలిడ్ హిట్ అందుకున్నాడు. లెనిన్ సినిమాతో ఫస్ట్ సూపర్ హిట్ ను ఖాతాలో వేసుకున్నాడు. శుక్రవారం (జులై 10) ప్రేక్షకు ముందుకు వచ్చిన ఈ సినిమా మొదటి షోతోనే సూపర్ హిట్ అందుకుంది. రివ్యూలు కూడా పాజిటివ్ గా వచ్చాయి. సోషల్ మీడియాలోనూ లెనిన్ సినిమా పట్ల పాజిటివ్ వైబ్ కనిపించింది. విలేజ్ స్టోరీ కావడంతో ఫ్యామిలీ ఆడియెన్స్ ఈ సినిమాకు బ్రహ్మరథం పడుతున్నారు. అందుకు తగ్గట్టుగానే లెనిన్ సినిమాకు మొదటి రోజు దాదాపు రూ. 16 కోట్లకు పైగా కలెక్షన్లు వచ్చాయి. ఇక వీకెండ్ కావడంతో శనివారం (జులై10) అయ్యగారి సినిమాకు కలెక్షన్లు అద్దిరిపోయాయి. మొత్తమ్మీద రెండు రోజులకు కలిపి లెనిన్ సినిమాకు రూ. 37.2 కోట్లు వచ్చాయి. అంటే శనివారం ఒక్కరోజే అఖిల్ సినిమాకు రూ. 21 కోట్లు వచ్చాయన్నమాట. ఈ మేరకు కలెక్షన్ల వివరాలను చిత్ర బృందం సోషల్ మీడియా ద్వారా అధికారికంగా ప్రకటించింది. ఇక ఓవర్సీస్ లోనూ లెనిన్ సినిమాకు భారీ కలెక్షన్లు వస్తున్నాయి. ముఖ్యంగా నార్త్ అమెరికాలో ఈ సినిమాకు మంచి రెస్పాన్స్ వస్తోంది. అక్కడ ఇప్పటివరకు రూ. 425 ఖ డాలర్లు వచ్చాయని చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది.



## అయ్యగారు అదరగొట్టారు..అఖిల్ 'లెనిన్'కు భారీ కలెక్షన్లు..రెండు రోజుల్లో మొత్తం ఎన్ని కోట్లంటే?

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020